




# రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 216 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 4 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 216 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 4 WEDNESDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00


# అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవ్

## సీఎం చంద్రబాబు హెచ్చరిక



విజయవాడ: వరద బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలూ చేపట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. కొన్ని చోట్ల ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయవాడ కలెక్టరేట్ వద్ద మీడియాతో సీఎం మాట్లాడారు. నగరంలో డివిజన్‌కు ఒక సీనియర్ ఐఏఎస్‌ను నియమించామని చెప్పారు. 32 మంది ఐఏఎస్ అధికారులు సహాయక చర్యల్లో ఉన్నారన్నారు. పది జిల్లాల నుంచి ఆహారం సమకూర్చామని.. బాధితులకు మూడు పూటలా అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. చిట్టచివరి బాధితుడికి కూడా సాయం అందాలని స్పష్టం చేశారు.

**బాధితులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి**

"వరదలతో పేదల బాధలు వర్ణణాతీతం. కొన్ని ఇళ్లల్లోకి పాములు, తేళ్లు వచ్చాయి. దీంతో వారందరికీ బాధ, భయం ఉంటుంది. అధికారులంతా మానవతా దృక్పథంతో పనిచేయాలి. అందుతున్న సహాయంపై ఐవీఆర్ఎస్ నిర్వహిస్తున్నాం. కొన్ని ప్రాంతాలకు ఇంకా ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఆహారం అందని బాధితుల నంబర్లు అధికారులకు పంపిస్తున్నాం. ఇబ్బందులపై ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలి. నేను కూడా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నా. అధికారులకు రెండు రోజులుగా చెప్పాం.. ఇప్పుడు సరిగా పనిచేయలేదని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు. మీనమేషాలు లెక్కించడం సరికాదు.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సర్వశక్తులూ ఒడ్డి సేవ చేయాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నా. ఈ కష్ట సమయంలో బాధితులకు అండగా నిలవాలి. ఏవిధంగా సహకారం అందించగలిగితే అలా చేయూత అందించాలి. ఆర్థికంగా, నిత్యావసరాలు, సహాయ కార్యక్రమాల్లో పాల్గొనడం.. ఇలా ఏది వీలైతే అది మీ శక్తిమేర చేయాలి. ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తాం.

**కుట్రలు జరుగుతున్నాయి.. చెత్త రాజకీయాలు వద్దు**

ఆపద సమయంలో కుట్రలు జరుగుతున్నాయి. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాలి.. చెత్త రాజకీయాలు వద్దు. ఈ పరిస్థితుల్లో గుడ్లవల్లేరు ఘటనపై ఫోకస్ చేస్తారా? ప్రకాశం బ్యారేజీలో బోట్ల ఘటనపై విచారణ చేపడతాం. ఇటీవల కొన్ని ఘటనలు అనుమానాస్పదంగా ఉన్నాయి. బాబాయ్‌నే చంపిన వారు ఉన్నప్పుడు అనుమానాలు వస్తాయి కదా! విపక్ష నేత ఐదు నిమిషాలు వచ్చి షో చేసి వెళ్లారు. ఆయన ఒక్కరికి కూడా ఆహార పొట్లం ఇవ్వలేదు.

**మీరున్నారు కదా.. భయంలేదని ప్రధాని అన్నారు**

ప్రధాని మోదీతో మాట్లాడినప్పుడు మీరున్నారు కదా.. భయం లేదని చెప్పారు. హుద్‌హుద్ సమయంలో నా పనితీరును ఆయన మెచ్చుకున్నారు. నా పట్ల ప్రజల స్పందన చూసి ప్రధాని ఆశ్చర్యపోయారు" అని చంద్రబాబు అన్నారు.

**సితార సెంటర్‌కు వెళ్లిన సీఎం..**

విజయవాడ పర్యటనలో భాగంగా సితార సెంటర్‌కు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. జేసీబీ ఎక్కి వరద కాలనీల్లో పరిస్థితి పరిశీలించారు. ఆహారం అందుతుందా..? లేదా..? అని స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రజల నుంచి వచ్చే స్పందన ఆధారంగా అధికారులపై చర్యలు ఉంటాయని చంద్రబాబు తెలిపారు.

# వరద బాధితులకు జగన్ భారీ సాయం



అమరావతి: కృష్ణా నదికి భారీ వరదలతో విజయవాడలో తలెత్తిన పరిస్థితిని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ సమీక్షించారు. అందుబాటులో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ నాయకులతో ఆయన పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. వరద ముంచెత్తిన ప్రాంతాల్లో ప్రభుత్వం ఎలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం లేదని, లక్షలాది మంది కనీసం ఆహారం, మంచినీరు కూడా దొరక్క నానా ఇబ్బంది పడుతున్నారని సమావేశంలో పలువురు నాయకులు వెల్లడించారు. కేవలం ప్రచార ఆర్భాటం తప్ప, వాస్తవంగా ఎలాంటి చర్యలు అక్కడ లేవని వారు తెలిపారు. వరద ప్రాంతాల్లో షో చేస్తూ, ఫోటోలకు ఫోజులు ఇస్తూ, సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారని, అధికార యంత్రాంగమంతా ఆయనతో ఉంటూ, ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని చెప్పారు. దీంతో వరద బాధితులు అనారోగ్యం పాలవుతున్నా, వారికి మందులు కూడా లభించడం లేదని, చివరకు పాలు కూడా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కాగా, నిన్న (సోమవారం) తన పర్యటనలో వరద బాధితుల పడుతున్న కష్టాలను స్వయంగా చూశానన్న వైయస్ జగన్, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వల్ల ఘోర తప్పిదం వల్లనే ఈ ఘటన చోటు చేసుకుందని, అయినా నింద తమపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆయన చెప్పారు. వరద బాధితుల కోసం పార్టీ తరపున కోటి రూపాయల సాయం ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. అది ఏ రూపంలో, ఎలా ఇవ్వాలనేది పార్టీ నాయకులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని జగన్ వివరించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు మెరుగు నాగార్జున, వెల్లంపల్లి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు, కురసాల కన్నబాబు, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, కైలే అనిల్‌కుమార్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ అడపా శేషు, పార్టీ నాయకుడు షేక్ ఆసిఫ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కరకట్ట బలహీనపడిన ప్రాంతాలను పరిశీలించి బలోపేతం చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 3: కృష్ణానది వరద ఉధృతి పూర్తిగా తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. జలదిగ్బంధంలో చిక్కుకుపోయిన లంక గ్రామాలలోని ప్రజలకు కొల్లూరు లాక్ ల వద్ద నుంచి 40 బోట్ల ద్వారా భోజనం, తాగునీరు, ఆహార పదార్థాలను పంపిణీ చేస్తున్న ప్రక్రియను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మంగళవారం పరిశీలించారు. (మిగతా 4వ పేజీలో)

# పారిశుద్ధ్యం సాధారణ స్థితికి రావాలంటే 10వేల మంది కార్మికులు అవసరం



అమరావతి: వరద ముంపు ప్రాంతాల్లో ఎంతో కష్టపడి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. బాధితులందరికీ ఆహారం అందేలా ఏర్పాట్లు చేశామన్నారు. వరద సహాయక చర్యలపై ఆయన మీడియాతో మాట్లాడారు. "మంగళవారం 8.5లక్షల టిఫిన్ ప్యాకెట్లు, 8.5లక్షల అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశాం. 5 లక్షల వాటర్ బాటిల్స్ బాధితులకు అందించాం. వరద నీరు తగ్గిన తర్వాత రోడ్లపై మురుగు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి పెట్టాం. ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సాధారణ స్థితికి తీసుకురావడానికి 10వేల మంది కార్మికులు అవసరమవుతారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీల కమిషనర్లకు వరద ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాం. ఒక్కో సచివాలయానికి ఒక్కో ప్రత్యేకాధికారి ఉంటారు. వరద నీరు తగ్గగానే అగ్నిమాపకశాఖతో కలిసి ట్యాంకర్ల ద్వారా రోడ్లను శుభ్రం చేస్తాం. బ్లీచింగ్, ఫాగింగ్ పనులు చేపడతాం, వైద్యారోగ్య శాఖతో కలిసి మెడికల్ క్యాంపులు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం"అని మంత్రి నారాయణ తెలిపారు.

# ఇంకా వరదనీటిలోనే విజయవాడ.. ముమ్మరంగా సహాయక చర్యలు



అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో వరద ప్రభావం తగ్గుముఖం పట్టింది. మూడురోజులుగా తీవ్ర ఇబ్బందులు పడిన బాధితులకు సహాయక చర్యలతో ఇప్పుడిప్పుడే ఉపశమనం కలుగుతోంది. విజయవాడలో వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలను సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ బాధితులకు సహాయం అందిస్తున్నారు. వాహనాలు వెళ్లలేని చోటికి సాంకేతికత సాయంతో ఆహారం పంపిణీ చేస్తున్నారు. దీనికోసం డ్రోన్లు, హెలికాప్టర్ల సాయం తీసుకుంటున్నారు. మరోవైపు వరద బాధితుల సహాయార్థం పలువురు సినీ పరిశ్రమకు చెందిన వారితో పాటు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు విరాళాలు ఇచ్చేందుకు ముందుకొస్తున్నారు.

**బాధితులకు అందరూ అండగా నిలవాలి: సీఎం చంద్రబాబు**

వరద బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలూ చేపట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. కొన్ని చోట్ల ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయవాడ కలెక్టరేట్ వద్ద మీడియాతో సీఎం మాట్లాడారు. ఈ కష్ట సమయంలో బాధితులకు అందరూ అండగా నిలవాలని కోరారు. ఏవిధంగా సహకారం అందించగలిగితే అలా చేయూత అందించాలన్నారు. ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తామని చెప్పారు.

**ఎన్టీఆర్ రూ.కోటి, సిద్ధూ జొన్నలగడ్డ రూ.30లక్షలు**

ఏపీ, తెలంగాణ వరద బాధితులను ఆదుకునేందుకు తెలుగు సినీ నటులు, నిర్మాణ సంస్థలు విరాళాలు ప్రకటించాయి. ఏపీ, తెలంగాణ సీఎంల సహాయ నిధికి రూ.50లక్షల చొప్పున మొత్తం రూ.కోటి విరాళం ఇస్తున్నట్లు ఎన్టీఆర్ తెలిపారు. సిద్ధూ జొన్నలగడ్డ రూ.30లక్షలు (ఏపీ, తెలంగాణకు రూ.15 లక్షలు చొప్పున), విష్వక్‌సేన్ రూ.10లక్షల విరాళం ప్రకటించారు.

**ప్రకాశం బ్యారేజీ పటిష్ఠం: కన్నయ్యనాయుడు**

ప్రకాశం బ్యారేజీ గేట్లను ఇంజినీరింగ్ నిపుణుడు, జలవనరుల శాఖ సలహాదారు కన్నయ్యనాయుడు పరిశీలించారు. అధికారులతో కలిసి ఆయన అక్కడికి చేరుకున్నారు. బ్యారేజీ గేట్ల నిర్వహణ కోసం నిర్మించిన అయిస్ట్ బ్రిడ్జి ఎక్కి పరిశీలించారు. రెండు గేట్లు స్వల్పంగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. బ్యారేజీ పటిష్ఠంగా ఉన్నట్లు నిర్ధరించారు. గేట్లు ఎత్తడం, మూయడం కోసం ఏర్పాటు చేసిన మెకానిజం, మోటార్ యంత్రాల పనితీరును తెలుసుకున్నారు.

**500కు పైగా రైళ్ల రద్దు..**

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా మరికొన్ని రైళ్లు రద్దయ్యాయి. తాజాగా 28 రైళ్లను రద్దు చేయగా, కొన్నింటిని దారి మళ్లించినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. వర్షాల కారణంగా సోమవారం వరకు 496 రైళ్లు రద్దు కాగా.. (మిగతా 4వ పేజీలో)

# ప్రకాశం బ్యారేజీ పటిష్ఠంగా ఉంది: కన్నయ్యనాయుడు



విజయవాడ: ప్రకాశం బ్యారేజీ గేట్లను ఇంజినీరింగ్ నిపుణుడు, జలవనరుల శాఖ సలహాదారు కన్నయ్యనాయుడు పరిశీలించారు. అధికారులతో కలిసి ఆయన అక్కడికి చేరుకున్నారు. బ్యారేజీ గేట్ల నిర్వహణ కోసం నిర్మించిన అయిస్ట్ బ్రిడ్జి ఎక్కి పరిశీలించారు. రెండు గేట్లు స్వల్పంగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. బ్యారేజీ పటిష్ఠంగా ఉన్నట్లు నిర్ధరించారు. గేట్లు ఎత్తడం, మూయడం కోసం ఏర్పాటు చేసిన మెకానిజం, మోటార్ యంత్రాల పనితీరును తెలుసుకున్నారు.

**బోట్ల తొలగింపునకు కాకినాడ నుంచి నిపుణులు!**

తొలుత గేట్లకు అడ్డంగా ఉన్న బోట్లను తొలగించాలని అధికారులకు కన్నయ్యనాయుడు సూచించారు. వాటిని తొలగించాకే మరమ్మతులు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. బ్యారేజీలో వరద 5 లక్షల క్యూసెక్కులకు తగ్గాకే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మరోవైపు దీనికి సంబంధించిన పర్యవేక్షణ బాధ్యతను జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమా చేపట్టారు. బ్యారేజీ వద్ద కన్నయ్యనాయుడితో పాటు పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. బోట్లు తొలగించేందుకు కాకినాడ నుంచి నిపుణులను రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఈ విపత్కర పరిస్థితులు: ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ: కృష్ణానది కరకట్టలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటంతో ఇప్పుడు విపత్కర పరిస్థితులు తలెత్తాయని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆరోపించారు. ప్రతి ఒక్కరూ నిద్రాహారాలు మాని గండ్లు పూడ్చాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వైకాపా హయాంలో వరదలు వచ్చిన ప్రతిసారీ తాము కృష్ణానది, సముద్రపు కరకట్టల బలోపేతం ఆవశ్యకత గుర్తు చేసినా.. కనీసం వర్షపు నీటి గండ్లు కూడా పూడ్చలేదన్నారు. ఏడాది క్రితం తాము నిర్వహించిన 'దివిసీమ రైతు పోరుబాట' ద్వారా గత ప్రభుత్వం దృష్టికి తెచ్చిన డిమాండ్లపై కనీస దృష్టి పెట్టినా ఇంతటి ఆందోళనకర పరిస్థితి వచ్చేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఔట్ ఫాల్ స్లూయిజ్‌ల నిర్వహణ చేయకపోవడంతో వాటి నుంచి లీకేజీలను అడ్డుకునేందుకు (మిగతా 4వ పేజీలో)

# ముంబయి నటి జత్వానీ కట్టడికి జగన్, సజ్జన్ జిందాల్ ప్లాన్ చేశారు: షర్మిల




కడప: కేంద్రంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం కడప స్టీల్‌ప్లాంట్‌పై ఏమాత్రం స్పందన లేకుండా వ్యవహరిస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తిచేయాలని వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్‌కు ఆమె వినతిపత్రం అందజేశారు. మాజీ సీఎం జగన్ గత ఏడాది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన చేసినా దాని గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. పరిశ్రమ ఏర్పాటుపై కాంగ్రెస్ తరఫున పోరాటం చేస్తామని చెప్పారు. ముంబయి నటి కాదంబరి జత్వానీ వ్యవహారంపైనా షర్మిల స్పందించారు. ఈ విషయంలో జగన్‌పై పలు విమర్శలు చేశారు. ఆమెను ఎలా కట్టడి చేయాలో జగన్, సజ్జన్ జిందాల్ ప్లాన్ చేశారని ఆరోపించారు.

**అక్రమంగా నిర్బంధించి ఆమెను తొక్కి పడేశారు**

"సజ్జన్ జిందాల్, జగన్ మధ్య సాన్నిహిత్యాన్ని గొప్పగా చెప్పుకొన్నారు. జిందాల్‌కు ఎందుకు ఇన్ని కోట్లరూపాయల (మిగతా 4వ పేజీలో)

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## కళాపోసన

'ఆ.. మడిసన్నాక కూసింత కళాపోసన ఉండాలయ్యా! ఉత్తికే తిని తొంగుంటే మడిసికీ గొడ్డుకీ తేడా ఏటుంటది?'– 'ముత్యాలముగ్గు' సినిమాలో కాంట్రాక్టరు పాత్రధారి రావు గోపాలరావు పలికిన అమృతవాక్కులివి. ముళ్లపూడి వెంకటరమణ కలం నుంచి తూటాల్లా వెలువడిన మాటలివి. తెలుగునాట అమిత జనాదరణ పొందిన పది సినిమా డైలాగుల జాబితాను ఎవరైనా రూపొందిస్తే, ఈ డైలాగుకు అందులో తప్పకుండా చోటు దక్కి తీరుతుంది. నిజమే! ఊరకే తిని తొంగున్నట్లయితే, మనిషికీ గొడ్డుకూ ఏమాత్రం తేడా ఉండదు. గొడ్డుకు లేని బుద్ధి మనిషికి ఉంది. మనిషిని ఇతర జంతుతతి నుంచి వేరు చేసేది ఆలోచనా శక్తి మాత్రమే! ఆలోచనకు పదును పెట్టే సాధనం సృజనాత్మకత. మనిషిలోని సృజనాత్మకతకు ఫలితాలే కళలు. కొందరికి జన్మతః కళాభినివేశం ఉంటుంది. అలాంటివారు సునాయాసంగా కళలను కైవసం చేసుకోగలుగుతారు. ఇంకొందరు అభిరుచితో సాధన చేసి కళల్లో రాణిస్తారు. అభినివేశం, సాధన లేకున్నా, చాలామంది కళలను ఆస్వాదిస్తారు. కలిగిన ఆసాములు కళలను ఆదరిస్తారు. కళలు అరవై నాలుగు అని వాత్స్యాయనుడు చెప్పాడు. వీటిలో చిత్రలేఖనం, శిల్పం, సంగీతం, నృత్యం, కవిత్వం అనే అయిదు కళలూ లలితకళలుగా గుర్తింపు పొందాయి. లలితకళలు మనుషుల భావోద్వేగాల అభివ్యక్తికి అందమైన సాధనాలు. మనుషులు తమ ఆలోచనలను, ఆనంద విషాదాది భావోద్వేగాలనుబీ తమ కాల్పనిక ఊహాజగత్తులోని విశేషాలను, తమ సృజనాత్మకతను ఇతరులతో పంచుకోవడానికి కళలను ప్రదర్శిస్తారు. పురాతన నాగరికతలు ఊపిరి పోసుకోక మునుపటి నుంచే మనుషులు కళల ద్వారా తమ ఉద్వేగాలను చాటుకోవడం మొదలుపెట్టారు. మాటలాడటం ఇంకా నేర్చుకోని ఆనాటి మానవులు బొమ్మల ద్వారా తమ ఆలోచనలను వెల్లడించేవారు. పాతరాతి యుగం మానవులు రాతిగుహల గోడల మీద చిత్రించిన చిత్రాలే ఇందుకు ఆనవాళ్లు. నాగరికతలు మొదలైన నాటి నుంచి నేటి వరకు కళలకు– ముఖ్యంగా లలితకళలకు జనాదరణ ఉంది. కళలు ఏవైనా సరే, వాటి ప్రయోజనం ఒక్కటే – ఆత్మప్రక్షాళన. 'దైనందిన జీవితంలో మన ఆత్మలపై పేరుకున్న ధూళిని శుభ్రం చేయడమే కళ ప్రయోజనం' అంటాడు ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో. కళలు భావోద్వేగాల ప్రసారమాధ్యమాలు మాత్రమే కాదు, ఆత్మప్రక్షాళనకు ఉపకరించే సాధనాలు కూడా! కళలు మనుషుల జీవితాలను సౌందర్యభరితం చేస్తాయి. కళలు విలువలు నేర్పుతాయి. దైనందిన జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లతో అలజడికి గురైన మనసుకు సాంత్వన నిస్తాయి. కళలు జీవితాన్ని చైతన్యవంతం చేస్తాయి. ఇంతేకాదు, కళలు సామాజిక అన్యాయాలను ఎత్తి చూపుతాయి. ఆలోచన రేకెత్తిస్తాయి. ఆత్మవిమర్శ దిశగా మనుషులను ప్రేరేపి స్తాయి. కళలు సమాజాన్ని మరింత నాగరికంగా, ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. సమాజంలోని రకరకాల సంస్కృతులకు చెందిన సమూహాల గుండెచప్పుడును వినిపిస్తాయి. కళలు సామాజిక మార్పులకు ఉత్ప్రేరకాలుగా పనిచేస్తాయి. 'కళ చాలా విశాలమైనది. మనుషుల తెలివి చాలా ఇరుకైనది' అంటాడు ఇంగ్లిష్ కవి అలెగ్జాండర్ పోప్. ప్రపంచం తీరుతెన్నులను చూస్తుంటే, ఆయన మాట నిజమేననిపిస్తుంది. సామాజిక మార్పులకు ఉత్ప్రేరకాలుగా పనికొచ్చే లక్షణం కళలకు ఎంతో కొంత ఉన్నమాట వాస్తవమే అయినా, ప్రపంచవ్యాప్తంగా కళాకారులు అసంఖ్యాకంగా కళాసృజన కొనసాగిస్తూ వస్తున్నా, ఈ ప్రపంచం మారాల్సిన పద్ధతిలో ఇంకా మారలేదు. మనుషుల కురచ బుద్ధులు కూడా మారలేదు. బహుశా, జనాభాలోని అత్యధికులు కళలను ఒంటబట్టించుకోకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. కళలకు ఆదరణలేని దేశాలు నిరంతరం అలజడులు, అశాంతితో అలమటించే పరిస్థితులను చూస్తూనే ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబన్ నాయకులు సంగీత ప్రదర్శనలపై నిషేధాజ్ఞలు విధించారు. అక్కడి పరిస్థితులు మనకు తెలియనివి కావు. చిత్రకళా ప్రదర్శనలపై నానా రకాల ఆంక్షలు ఉన్న ఉత్తర కొరియా పరిస్థితులు కూడా మనకు తెలిసినవే! స్వేచ్ఛ లేనిచోట కళలకు ఊపిరాడదు. ఇక స్వేచ్ఛే ఊపిరిగా బతికే కళాకారుల పరిస్థితి ఆంక్షలున్న చోట ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు. నియంతృత్వ దేశాల్లో మాత్రమే కాదు, ప్రజాస్వామ్య దేశాలుగా చెప్పుకుంటున్న చాలా దేశాల్లోనూ కళాకారులు పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తున్న పరిస్థితులు లేవు. కళలన్నీ కళాకారుల ఆత్మావిష్కరణలే! అందుకే, 'అన్ని కళలూ కళాకారుల ఆత్మకథలే! ముత్యం ఆల్చిప్ప ఆత్మకథ' అంటాడు ఇటాలియన్ దర్శకుడు ఫెడెరికో ఫెలినీ. ఆంక్షలు లేనిచోట మాత్రమే కళాకారుల ఆత్మావిష్కరణకు అవకాశాలు అపరిమితంగా ఉంటాయి. కాల ప్రవాహంలో ప్రపంచంలోని మిగిలిన మార్పులతో పాటే కళలు కూడా మారుతూ వస్తున్నాయి. కళల్లో ప్రాచీన కళ, ఆధునిక కళ అనేవి కాలానికి సంబంధించిన కొండగుర్తులు మాత్రమే! కళల అస్తిత్వం నిరంతరం. స్వేచ్ఛలేని పరిస్థితుల వల్ల కొన్నిచోట్ల, ఆధునిక జీవనశైలిలోని తీరిక దొరకని పరిస్థితుల వల్ల కొన్నిచోట్ల మనుషులు కళలకు దూరమవుతున్నారు. దొరికే కొద్దిపాటి తీరిక సమయాన్ని టీవీ, స్మార్ట్‌ఫోన్ వంటివి అందించే యాంత్రిక వినోదంతో సరిపెట్టుకుంటున్నారు. ఫలితంగా మానసిక సమస్యలతో సతమతమవుతున్నారు. అయితే, కళాస్వాదన, కళా సాధనల వల్ల మనుషుల్లో మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఇటీవల బ్రిటిష్ శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. మరందుకే మడిసన్నాక కూసింత కళాపోసన ఉండాల! లేకపోతే బతుకులు గొడ్డుదేరిపోవూ!

# జిలా స్థాయి అధికారులంతా అపరామత్తంగా మానవత్వం, సమయస్ఫూర్తితో ఉండాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 3: ఈ విపత్కర పరిస్థితుల్లో జిల్లా అధికార యంత్రాంగం అంతా సమయస్ఫూర్తి కలిగి చురుకుదనం మానవత్వం కలిగిన సేవకుల్లాగా పని చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. మంగళవారం కొల్లూరు ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ జె .వెంకట మురళి డిఆర్ఓ, ఆర్డిఓ లు నాలుగురు ఫెర్రీ ఆఫీసర్లు, జిల్లా ఆఫీసర్లు విలేజ్ స్పెషల్ ఆఫీసర్లతో సుదీర్ఘ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితుల సహాయ కార్యక్రమాల కొరకు ఆయా స్టేజీలలో నియమించిన అధికారులందరూ ఒక మంచి ప్రణాళిక కలిగి సమయస్ఫూర్తితో చురుకుగా మానవత్వంతో సేవకుల్లా ప్రజలకు సేవలు అందించాలన్నారు. డిఆర్ఓ గారు బ్రేక్ ఫాస్ట్ లంచ్ డిన్నర్ వాటర్ బాటిల్స్ మెడికల్ క్యాంప్ డాక్టర్స్ జనరేటర్ లైట్స్ సంబంధించిన వివరాలు అధికారుల అటెండెన్స్ తదితర రిపోర్టులు ప్రతిగంటకు ఒకసారి సమర్పించాలన్నారు. ఆర్డీవోలు ప్రతి సహాయ కార్యక్రమాలపై పూర్తి పర్యవేక్షణ ఉండాలన్నారు సహాయ కార్యక్రమాల్లో ఎక్కడ కూడా ఫెయిల్యూర్ లేకుండా చూడాలన్నారు. ఫెర్రీ పాయింట్లలో నియమించిన అధికారులు సమయానికి బ్రేక్ ఫాస్ట్ లంచ్ వాటర్ బాటిల్స్ వాటర్ ప్యాకెట్లు డిన్నర్ ప్యాకెట్లు సమయానికి తీసుకువచ్చి జనాభా ప్రాతిపదికన వాటిని చేర్చవలసిన గ్రామాలకు సమయానికి చేరేటట్లు చూసుకోవాలన్నారు. విలేజ్ స్పెషల్ ఆఫీసర్లు చిలుమురులంక పెదలంక తిప్పలకట్ట తడికలపూడి జువ్వలపాలెం భట్టిప్రోలు పెసర్లంక చెరుకుపల్లి గాజుర్ లంక తోక వారి పాలెం కి ష్కింద పాలెం పోతర్లంక దోనేపూడి, సుగున్న, లంక, ఈపురు పాలెం, ఈపురులంక, చింత లంక , ఆవుల వారి పాలెం, చి లుమూరు తదితర అన్ని లంక గ్రామాల స్పెషల్ ఆఫీసర్ల తో కలెక్టర్ మాట్లాడి ఒక్కొక్క లంకలో ఎంతమంది జనాభా ఉన్నారు ఒక్కొక్కరికి ఎంత అల్పాహారం అందుతుంది ఎన్ని వాటర్ బాటిల్స్ ఎన్ని వాటర్ ప్యాకెట్లు అందుతున్నాయి భోజనం ఎన్ని గంటలకు ఎంత మందికి ఏ సమయానికి అందిస్తున్నారు డిన్నర్ ఏ సమయానికి అందిస్తున్నారు అంటూ ప్రతి అధికారిని పేరుపేరునా వివరాలు ఆరా తీశారు . సమయపాలన పాటించని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. వరద ముంపు తీవ్రత అదుపులో ఉన్నందున రేపటినుండి చేయవలసిన కార్యాచరణ గురించి సంబంధిత పంచాయతీ రాజ్ రూరల్ వాటర్ సప్లై వ్యవసాయ ఉద్యానవన ఇరిగేషన్ డ్రైనేజీ తదితర అధికారులు నిర్వహించవలసిన పనులు సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు ఆర్డీవోలు జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం (సంబేపల్లి,) సెప్టెంబర్ 3: ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని లను కన్నబిడ్డల్లా చూసుకోవా లని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం సంబేపల్లి మండలం, దేవపట్ల గ్రామం లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మంత్రివర్యులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. ఉపాధ్యా యులు విద్యార్థినులకు గుణాత్మ కమైన విద్యను బోధించి మెరుగైన ఫలితాలు సాధిం చేందుకు శ్రద్ధ తీసుకోవా లన్నారు. విద్యార్థినులను మన కన్న బిడ్డల్లా చూసుకుని వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసే బాధ్యత గురుకుల పాఠశాల యాజమాన్యంపై ఉందన్నారు. విద్యార్థినిల నుంచి ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలను ఇవ్వాలన్నారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకుంటూ కచ్చితంగా యూనిఫామ్ ధరించి పాఠశాలలకు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే టాయిలెట్లు, బాత్రూంలు, చుట్టు పరిసర ప్రాంతాలు పారిశుధ్య లోపం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలోని విద్యార్థులందరూ కచ్చితంగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలను గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడారు. అలాగే వంటశాలను పరిశీలించి ఆహార పదార్థాల మెనూ పై వంట ఏజెన్సీ లతో వివరాలు తెలుసుకున్నా రు. గురుకుల పాఠశాలలోని విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలున్న భయపడకుండా తమకు తెలియజేయాలని వారికి సూచించారు.

# పేకాట స్థావరం పై మెరుపు దాడి 5 మంది అరెస్ట్



(రామసముద్రం) సెప్టెంబర్ 3 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలం చొంక్కాండ్ల పల్లె పంచాయతీ బిక్కం వారిపల్లె పేకాట శిబిరంపై దాడి చేసి ఐదు మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. వివరాలు చొక్కాండ్లపల్లి పంచాయతీ బిక్కంవారి పల్లి సమీపంలోని చింత తోపులో పేకాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి నిందితులను అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి 12480 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

# దివంగత మాజీ సీఎం వై.ఎస్. ఆర్. సేవలు మరువలేనివి..



రాయల్ జర్నలిజం (రాయచోటి )ఆగస్టు 3:దివంగత మాజీ సీఎం వై.ఎస్. ఆర్. సేవలు మరువలేనివని అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ పేర్కొన్నారు. దివంగత నేత ,ప్రజల గుండె చప్పుడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తన జీవిత గమనంలో యాత్రతో చరిత్ర సృష్టించిన మహానేత దివంగత నేత వైయస్సార్. సేవ తప్ప మరే మార్గం ప్రజలకు మనల్ని చేరువ చేయదని నమ్మిన నాయకుడు బక్క చిక్కిన హృదయాలకు బలమైన భరోసా అతను నిలువెత్తి తెలుగుతనానికి చెరగని చిహ్నం అతను ఉచిత కరెంటు తో రైతులు కండ్లలో కాంతులు నింపిన నిండు సూర్యుడు వైయస్సార్ పేదవాడి గుండె చిల్లులు పొడిచి విధి విక్రింతను వ్యతిరేకించిన పేదవాడి పెద్ద వైద్యుడు దాహంతో సారం కోల్పోయిన దాహార్త భూమికి తన చల్లని చేతులతో దాహం తీర్చిన భగీరథుడు అధిక వడ్డీ లాభారం తగ్గించి పావలా వడ్డీకే రుణాలు ఇప్పించిన ఆడపడుచుల పెద్దన్న వైయస్సార్ తొలిసారి మహిళలను హోం మంత్రిగా చేసి నారీమణులు స్త్రీ శక్తి చాటి చెప్పినా అసలైన స్త్రీల యొక్క పక్షపాతి వైయస్సార్ అని కొనియాడారు. దివంగత నేత, మహానేత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పరిపాలన స్వర్ణయోగం లాంటిదని,ఆయన పరిపాలనలో బడుగు, బలహీన వర్గాల,ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని,ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన అపర భగీరథుడు, జలయజ్ఞం సృష్టికర్త ,ఆరోగ్యశ్రీ ప్రదాత, విద్యా దాత, ఉచిత విద్యుత్, పథకం ,ఫీజు రియంబర్స్మెంట్, ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి అని గంటాపదంగా చెప్పవచ్చు అన్నారు. ముస్లింలకు ప్రభుత్వ, విద్యా ఉద్యోగ రంగాలలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత వరిదేనని వారు వివరించారు. వారు మరణించేటప్పుడు కూడా ప్రజల సంక్షేమం కోసం పాటు పడ్డారని, రాజన్న భౌతికంగా మన ముందు లేకపోయినా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని వారు తెలిపారు.

# గృహ నిర్మాణ అనుసందానికి కాల్ ఏర్పాటు: మంత్రి మండిపల్లి



రాయల్ జర్నలిజం (చిన్నమండం) సెప్టెంబర్ 3:రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇళ్ల నిర్మాణల కార్యక్రమాన్ని చేపడుతుందని జిల్లాలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ఎటువంటి సమస్యలున్న వెంటనే ఈ నెంబర్ కు 8561293086, ఫోన్ చేసి సమస్య పరిష్కరించుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రివర్యులు గృహ నిర్మాణాలకు సంబంధించిన ఫిర్యాదులపై ఏర్పాటుచేసిన ఫోన్ నెంబర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మడిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దీంతో హౌసింగ్ లబ్ధిదారులకు ఎటువంటి సమస్యలున్న వెంటనే పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో కలెక్టరేట్లోని హౌసింగ్ టిడి కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. హౌసింగ్ లబ్ధిదారులు సిమెంటు, స్టీలు, ఇసుక, తదితర మెటీరియల్ కు సంబంధించిన సమస్యలపై వెంటనే కాల్ సెంటర్ కి ఫోన్ చేసి పరిష్కరిం చుకోవచ్చునన్నారు. ఉదయం 9:00 గంటల నుంచి సాయం త్రం 6:00 గంటల వరకు అన్ని పని దినాలలో లబ్ధిదారులు అందుబాటులో ఉన్న నెంబర్ కు ఫోన్ చేయవచ్చునన్నారు.

# ఎంపీ యుపి స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి



రాయల్ జర్నలిజం (చిన్నమండం) సెప్టెంబర్ 3: మంగళవారం చిన్నమండం తూర్పు పల్లె గ్రామంలోని ఎంపీ యుపి స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర రవాణా , యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. చిన్న మండం తూర్పుపల్లె ఎంపీ యూపీ స్కూల్ నందు ఎంతమ ంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు బుక్స్ యూనిఫాం, అందించారా లేదా అనే విషయా లపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందని ఈ విషయాన్ని ఉపాధ్యాయులు గమనించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఈ పాఠశాలలో ఉపాధ్యాయులకు సిబ్బందికి ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు.

# విద్యార్థులకు ఎటువంటి సమస్యలు వున్న ధైర్యంగా చెప్పాలి



రాయల్ జర్నలిజం (రామాపురం) సెప్టెంబర్ 3: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్న ధైర్యంగా ముందుకు వచ్చి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామాపురం మండలం నీలకంఠరావుపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. ఈ మధ్యకాలంలో పాఠశాలల్లో చదివే విద్యార్థినులపై లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలున్న వాటిని ఎదుర్కొనేందుకు ధైర్యంగా ముందుకు వచ్చి అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి అన్నమయ్య జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సమస్యలు తెలియజేసినందుకు పాఠశాలలు మరియు వసతి గృహాలలో తప్పకుండా కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాల న్నారు. విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే సంబంధిత వ్యక్తులను ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నీలికంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంత్రివర్యులు స్వయంగా పరిశీలించి అన్నం సరిగా ఉడక లేదని, నాణ్యతగా లేదని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుంచి ప్రతి పాఠశాల, గృహాలను తరచూ విజిట్ చేయడం జరుగుతుందని మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలన్నారు.

# లంక గ్రామాలలోని ప్రతి వ్యక్తికి ఆహార పదార్థాలు అందాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 3: వరద ప్రవాహం తగ్గిన తర్వాత లంక గ్రామాలలో సహాయక చర్యలపై అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. వరద ముంపు తదుపరి చర్యలపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కొల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ముందుగా టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. భారీ వర్షాలు, వరదతో దెబ్బతిన్న ప్రాంతాలలో అధికారులు పర్యటించాలని కలెక్టర్ చెప్పారు. లంక గ్రామాలలోని ప్రతి వ్యక్తికి ఆహార పదార్థాలు అందేలా చూడాలన్నారు. భోజన పదార్థాల అందించడంలో ఇబ్బందులు ఎదురైతే పోలీసుల సహకారం తీసుకోవాలన్నారు. భోజనం అందలేదనే ఫిర్యాదులు ఏట్టి పరిస్థితుల్లో రాకూడదన్నారు. సహాయక చర్యలపై డ్రోన్ ల ద్వారా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే నలుగురు అధికారులను సస్పెండ్ చేశామన్నారు. వైద్య శిబిరాలలో సిబ్బంది సంఖ్యను పెంచాలనున్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు శరవేగంగా చేపట్టాలన్నారు. రోగాలు ప్రబలకుండా ముఖ్యంగా బ్లీచింగ్ చల్లాలన్నారు. దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణకు చర్యలు చేసుకోవాలన్నారు. విద్యుత్ పునరుద్ధరణపై విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సారించాలన్నారు. దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన వన పంటలు గుర్తించాలన్నారు. పంటల నష్టంపై సర్వే చేపట్టాలని ఆదేశించారు. అనధికారికంగా లంక గ్రామాలలోకి ప్రజలు ప్రవేశించడాన్ని అరికట్టాలన్నారు. ఔషధాలకు కొరత లేకుండా నిల్వలు ఉంచాలని, వైద్యంలో జాప్యం చేయరాదన్నారు. రాత్రి నుంచే తగ్గుముఖం పట్టగా తెల్లవారుజామున మూడు గంటల సమయానికి వరద నీరు మూడు అడుగుల మేర దిగువకు తగ్గిందన్నారు. తదుపరి వరద ప్రవాహం తగ్గుతూ ఉందన్నారు. సహాయక చర్యలలో ఎలాంటి ఆరోపణలు రాకుండా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, యంపి శ్రీ తెన్నేటి కృష్ణా ప్రసాద్, వేమూరు శాసన సభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు జిల్లా ఎస్పీ తుషార్ డూడి,.జిల్లా అధికారులు, ఆర్ డి ఓ లు, తదితరులు ఉన్నారు.



## ఉత్తమ సేవలతోనే సమాజంలో ఉపాధ్యాయులకు గుర్తింపు

### ప్రధానోపాధ్యాయులు మడితాటి..



రాయల్ జర్నలిజం (రాయచోటి) : ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. రాయచోటి మండలం గరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులు రమణయ్య పదవి విరమణ సందర్భంగా సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సన్మాన సభను రాయచోటి పట్టణంలోని ప్రీతం రెసిడెన్సి నందు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యాపరంగా, సామాజికపరంగా ఉత్తమ సేవలు అందించినప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రస్తుత ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నైతిక విలువలు , సామాజిక స్పృహ,శాస్త్రీయత గురించి నేర్పించాలన్నారు. ప్రస్తుతం పదవి విరమణ చెందిన రమణయ్య తమ బాధ్యతను ఏమాత్రం విస్మరించకుండా, ఏ పాఠశాలలో పనిచేస్తున్నా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో విశేష కృషి చేయడంలో, పలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడంలో ముందంజలో ఉండడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, బంధుమిత్రులు రమణయ్యను పూల మాలలతోనూ, దుశ్శాలవులతోనూ, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గరుగుపల్లి సర్పంచ్ వాసు, ఏపీటీఎఫ్ నాయకులు హరిబాబు, రిటైర్డ్ ప్రిన్సిపల్ ఓబన్న, గాలివీడు ఎంఈఓ 2 శ్రీనివాసులు, రోటరీ క్లబ్ సభ్యులు కృష్ణదేవరాయలు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం



(రామసముద్రం.)సెప్టెంబర్ 3 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండలం లో కుటుంబ కలహాలతో ఓ మహిళ మంగళవారం సాయంత్రం పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. రామసముద్రం మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ వయస్సు (27) కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది పురుగుమందు తాగింది.వెంటనే కుటుంబ సభ్యులు గమనించి రామసముద్రం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం పుంగనూరు ఆసుపత్రికి రెఫర్ చేశారు.ఎస్సై చంద్రశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

## ముంపుకు గురైన పొలాల పట్ల రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలి



రాయల్ జర్నలిజం (కాకుమాను): మండల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారిని కేకరణమై ముంపుకు గురైన వరి పొలాలను పరిశీలించి రైతులకు సస్యరక్షణ చర్యలను వివరించారు. వ్యవసాయ శాఖ సిబ్బందితో కిరణమై మంగళవారం రేటూరు , అప్పాపురం ,కాకుమాను గ్రామాలలో నీటి ముంపుకు గురైన వరి పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలను తెలియజేశారుపొలం లో నీరు ఉన్ననూ వరి మొక్క 4 నుండి 5 రోజుల వరకు తట్టుకోగలగి తిరిగి కొలుకోగలదని రైతులకు తెలియచేసారు మరియు పొలంలో నీటిని తీసివేసి 30 కిలోల యూరియాం 15 కిలోల MOP అదనం గా(booster dose) వేసుకోవాలి. BLB వచ్చే అవకాశం ఉంది కనుక పొటాష్ తప్పనిసరిగా వేసుకోవాలి. నేరుగా విత్తిన వరిలో నెల రోజుల లోపు వున్న పంటలో మొక్కలు చనిపోయినట్లయితే అక్కడ ఒత్తుగా వున్నచోట మొక్కలు పీకి నాటుకోవాలి. లేదా నారు తెచ్చుకొని నాటుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వి ఎ ఎ లు అప్పారావు,మహేంద్ర నాయక్, శ్వేత మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వినాయక చవితికి అయినా బంతిపూల రైతుల కష్టాలు తీరేనా ?



(రామసముద్రం )సెప్టెంబర్ 3 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలంలోని గత కొంతకాలంగా పండగలు పెళ్లిళ్లు లేకపోవడంతో బంతి పూలు ధరలు లేక రైతన్నలు ఉక్కిరిబిక్కిరయ్యారు. శ్రావణమాసం మొదలైతే బంతిపూలు అమ్ముడు పోతాయని ఆశతో బంతిపూల సాగు రైతులు మండలంలో భారీ సంఖ్యలో బంతిపూలు సాగు చేశారు. శ్రావణమాసం మొదలైన ముహూర్తాలు వచ్చిన బంతిపూలు కి ధర మాత్రం పెరగలేదు వినాయక చవితి పండగ కైనా బంతిపూల ధర పెరుగుతుందని రైతులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. వినాయక చవితి మూడు రోజులు ఉండటంతో ఏమాత్రం బంతిపూలు ధరలలో మాత్రం మార్పు కనిపించడం లేదు భారీగా బంతిపూల సాగు చేసిన రైతులకు నష్టం వాటెల్లి రైతులు అప్పుల్లోకి వెళ్లిపోయేది ఖాయమని అనిపిస్తుంది. ఆందోళన చెందుతున్నారు. వారం క్రితం 15/20 ధరలు పలికేవి ఇప్పుడు ఒక బస్తా బంతి పూలు 100 రూపాయలు పలుకుతున్నాయి.ఒక కిలో బంతి 10,12 రూపాయలు పలకడం తో రైతులు దిగులు చెందుతున్నారు. మండలంలోని పలు పంచాయతీ లలో.తిరుమలరెడ్డిపల్లె ఊలపాడు. గుంతలపేట,చొక్కాండ్లపల్లె చెంబకూరు.నారిగానిపల్లె. ఆర్నడం పల్లి,కాప్పల్లె,కే సి పల్లి మాలేనత్తం,అరికెల పంచాయతీ లలో అధికంగా బంతి పూలు సాగు చేశారు. ప్రభుత్వం స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు ప్రకృతిని నమ్ముకొని భూమిపై ఆధారపడి ఒక పంట పోతే మరో పంట వస్తు ధన్న ఆశతో పూల పంట వేసి దిగుబడి బాగా వచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేదు. చేసిన అప్పులు తీర్చలేక అప్పులు పాలైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## తల్లి పేరుతో ఒక మొక్క - జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి

రాయల్ జర్నలిజం(చెన్నూరు,) సెప్టెంబర్,3: పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జి. విశ్వనాథ కుమార్ అన్నారు. జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి, డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్ యూనివర్శిటీ మరియు సమరిటన్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కడప స్థానిక అలంకానిపల్లి సమీపంలో ఉన్న యూనివర్శిటీ ఆవరణంలో నిర్వహిస్తున్నటువంటి అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రస్తుతం పెరుగుతున్నటువంటి కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు కనీసం అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా ఈ స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఈ సెప్టెంబర్ నెలలో 500 పైగా మొక్కలు నాటబోతున్నామని యూనివర్సిటీ రిజిస్టర్ ఎన్. రాజేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు మరియు



ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ పూర్వం వన సంపద ఎంతో వైభవంగా ఉండేదని అది ప్రస్తుత కాల కాలుష్యం వలన అతలాకుతలమవుతుంధి కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించి పర్యావరణ పరిరక్షణకై నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. రమాదేవి, వరలక్ష్మి, స్టేప్ ఆఫీస్ స్టాఫ్ అబ్బాస్, నాగయ్య, సంస్థ సభ్యులు సిరి, కార్తిక్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెన్నూరు వద్ద పెన్నా నదిలో భారీగా నీటి ప్రవాహం

### 30 వేల క్యూసెక్కులు సోమశిల జలశంలోకి పరుగులు



రాయల్ జర్నలిజం(చెన్నూరు,) సెప్టెంబర్,3, శ్రీశైలానికి భారీగా వరద రావడంతో పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి నంద్యాల సమీపంలో కుందూ నదిలోకి నీటిని మళ్లించడంతో కుందూ నది నుంచి వస్తున్న వరద నీరు పెన్నా నదిలోకి చేరుతున్నది. మంగళవారం ఉదయం చెన్నూరు వద్ద పెన్నా నదిలో 30, వేల క్యూసెక్కులు వరద నీరు ప్రవహిస్తూ సోమశిల జలాశయంలోకి పరుగులు పెడుతున్నది. నంద్యాల జిల్లా కడప జిల్లా మోస్తరు భారీ వర్షాలు కురవడంతో వంకలు వాగులు నుంచి వస్తున్న వర్షం నీరు కూడా కుందూ నది ద్వారా పెన్నా నదిలోకి చేరుకుంటుంది. మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుంచి పెన్నా నదిలో నేటి ప్రవాహం తగ్గుముఖం పడుతుంది. చెన్నూరు పెన్నా నదిలో చెన్నూరు కు చెందిన సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు ఎప్పటికప్పుడు నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తున్నారు. అలాగే వల్లూరు మండలం ఆదినిమ్మాయిపల్లి వద్ద పెన్నా నదిపై నిర్మించిన ఆనకట్ట సమీపంలో కేసి కెనాల్ అధికారులు పెన్నా నదిలో ప్రవహిస్తున్న నీటిని అంచనా వేస్తున్నారు. పెన్నా నదిలో నీటి ప్రవాహం పెరుగుతుండడంతో పెన్నా నదిలోకి ఎవరు దిగకుండా చెన్నూరు మండల తాసిల్దార్ వీఆర్వో వీఆర్ఏలకు ఆదేశాల జారీ చేశారు.

## కాండ్లమడుగు క్రాస్ లో బైకును ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం..

### ప్రమాదంలో మృతి చెందిన చేనేత కార్మికుడు

(బి కోత్తకోట) రాయల్ జర్నలిజం:-బి.కొత్తకోట మండలంలో సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో ఇద్దరు చేనేత కార్మికులు తీవ్రంగా గాయపడగా, ఒకరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో నేతన్న పరిస్థితి విషమించడంతో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ విషాదకర ఘటనకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు బి.కొత్తకోట పోలీసులు తెలిపిన వివరాల మేరకు మదనపల్లి పట్టణం, నీరుగట్టువారి పల్లి రింగ్ రోడ్డులో నివాసముంటున్న చేనేత కార్మికులు నాగరాజు రెడ్డి(43), సురేంద్ర (43) లు కలిసి సోమవారం రాత్రి బి. కొత్తకోట మండలం, తరిగోడు గ్రామంలో ఉన్న నాగరాజు రెడ్డి వ్యవసాయ బోరు వద్దకు బైకులో వెళ్లారు.బోరులో నీళ్లు పడటం చూసి సంతోషం వ్యక్తం చేసి అక్కడి నుంచి తిరిగి మదనపల్లికి ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలోని బి. కొత్తకోట మండలం కోటావూరు పంచాయతీ, కాండ్లమడుగు క్రాస్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో సురేంద్ర అక్కడికక్కడే దుర్మరణం చెందగా, నాగరాజు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రుని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి కుటుంబ



సభ్యులకు సమాచారం అందించారు. పరీక్షించిన వైద్యులు నాగరాజ్ రెడ్డికి ప్రథమ చికిత్స అందించినా పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగుళూరు కి తరలించారు. మృతుడు సురేంద్రకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సురేంద్ర మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు జిల్లా ఆస్పత్రికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇక మాకు దిక్కువరంటూ గుండెలు బాదుకుంటూ విలపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలిచి వేసింది. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. ఘటనపై బి. కొత్తకోట సీఐ రాజారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పోర్ట్ పోలీస్ స్టేషన్లో వేలం

రాయల్ జర్నలిజంకాకినాడ, సెప్టెంబర్ 3: కాకినాడలోని పోర్టు పోలీస్ స్టేషన్లో మూడు కేసుల్లో పట్టుబడ్డ రెండు ఫైబర్ పడవలను, ఒక హొండా యాక్టివా మోటార్ సైకిల్కు వేలం పాట నిర్వహించారు. ఈ మూడింటికి 18 శాతం జీఎస్టితో కలిపి 1లక్షా 59 వేల రూపాయలకు ముగ్గురు పాట దారులు వాటిని దక్కించుకున్నారని పోర్టు పోలీస్ స్టేషన్ సిఐ పి సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఈ వేలంను నిర్వహించారు. ఒక బోటును 66 వేలకు చేట్ల వెంకటరెడ్డి, మరో బోటును 45 వేల రూపాయలకు సంగాడి ఈశ్వరరావు, హొండా యాక్టివా మోటార్ సైకిల్ను 24వేలకు కర్రి త్రిమూర్తులు దక్కించుకున్నారు. ఈ మూడింటిటికి అదనంగా మరో 18 శాతాన్ని జీఎస్టిని పాటదారులు కట్టారు. వేలం పాటలో పొందిన వాటికి అక్కడే పూర్తి అనుమతులతో కూడిన ధ్రువ పత్రాలను అందించారు. ఈ వేలం పాటలో పోర్టు సిఐతో పాటుగా ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ ఏఎస్ దొర, 27 మంది పాట దారులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా




రాయల్ జర్నలిజం (రాయచోటి) సెప్టెంబర్ 3: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ,నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాలో ఐదు బహుళ జాతీయ కంపెనీలు పాల్గొన్నాయి . దీనిలో కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలో 150 మంది యువతీ, యువకులు హాజరుకాగా 42 మంది సెలెక్ట్ అవ్వటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా పరిశ్రమల అధికారి శ్రీ. సూరిబాబు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ యువతీ, యువకులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు నేర్చుకొని, ఉద్యోగ అవకాశలు పొందగలరని, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ శివశంకర్ మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు హాజరైనటువంటి నిరుద్యోగ యువతీ యువకు యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని, తమ కాళ్ళపై నిలబడి తమ తల్లిదండ్రులకు ఆసరాగా నిలబడాలి అని తెలియజేశారు. అనంతరం సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ నియామక పత్రాలను అందజేసి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో APSSDC ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటేష్ మరియు మొహమ్మద్ ఆరిఫ్ , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గణేష్, సీడాప్ ట్రైనర్ పెంచలయ్య పాల్గొన్నారు.

## ఆడపిల్లలు కాదు ఆడ పులిలా సత్తా చాటి చూపిన కేజీబీవీ బాలికల విద్యార్థులు



రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 3 (ములకలచెరువు ): తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువు మండలం కస్తూరిబా పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు టైక్వాండో పోటీల్లో ఘన విజయం సాధించారు.ఆగస్టు 31న తిరుపతిలో జరిగిన కే లో ఇండియా ఉమెన్స్ స్లీప్ పోటీలలో ఘన విజయం సాధించారు ములకలచెరువు కేజీబీవీ స్కూల్ విద్యార్థులు మొత్తం 14 మంది విద్యార్థులు 8 కేటగిరీల్లో పాల్గొనగా అండర్ 14 విభాగంలో ముగ్గురు అండర్ 17 జూనియర్స్ విభాగంలో 11 మంది విద్యార్థులు పాల్గొన్నారు మొత్తం 13 జిల్లాల నుంచి పలుకులు కేటగిరీలలో విద్యార్థులు ఈ యొక్క టోర్నమెంట్లు పాల్గొనడం జరిగింది 14 మంది విద్యార్థుల్లో ఇద్దరు జాతీయ స్థాయి పోటీలకు అర్హులయ్యారు ఈ విషయాన్ని కరాటి మాస్టర్ అయిన ఎం విజయకుమార్ మరియు కేజీబీవీ పిఈటి రేష్మ తెలిపారు విద్యార్థులను కేజీబీవీ ప్రిన్సిపల్ శిల్ప మరియు మాస్టర్ పీఈటి అభినందనలు తెలిపారు ఈ తక్కువ సమయంలోనే విద్యార్థులు ఈ యొక్క టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేర్చుకొని ఘనవిజయం సాధించినందుకు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు దీనికి ముఖ్య అతిథులుగా కుప్పం నియోజకవర్గం యొక్క ఎమ్మెల్సీ ఇన్చార్జ్ అయిన శ్రీకాంత్ వచ్చి పిల్లలందరికీ తమ ఆశీస్సులు అందించారు జాతి స్థాయి పోటీలకి అర్హులైన ఇద్దరు విద్యార్థులు సెప్టెంబర్ 11 12వ తేదీన లో తమిళనాడులో జరిగే జాతీయస్థాయి పోటీలకు వెళ్తారు అని ఈషా స్పోర్ట్స్ అకాడమీ మాస్టర్ తెలిపారు

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# వరద బాధితులకు బాసటగా నిలిచిన ఏలూరి

- వరద బాధితులకు ఎమ్మెల్యే ఏలూరి ఆపన్న హస్తం
- 45వేల మందికి ఆహార ప్యాకెట్లు తయారు చేయించిన అన్నదాత ఏలూరి
- ఒక ఫోన్ కాల్ తో కదిలిన ఏలూరి సైన్యం
- విజయవాడలో పలుకాలనీలకు ఇన్చార్జిగా నియమించిన చంద్రబాబు
- బాధితుల కష్టాలు చూసి చలించిన ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 3: విజయవాడ వరద ముంపు బాధితులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బాసటగా నిలిచారు. వరద సహాయ చర్యల పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనలో స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పరిశీలించారు. వరద బాధితుల కష్టాలను చూసి ఎమ్మెల్యే ఏలూరి చలించి తల్లడిల్లి పోయారు. తలపెట్టిన ఏ కార్యాన్ని అయినా పూర్తి స్థాయిలో విజయవంతం చేసే ఎమ్మెల్యే ఏలూరి సమర్థత తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలోని విద్యాధరపురం, సితార సెంటర్ మరికొన్ని కాలనీలలో సహాయ పనులకు ఇన్చార్జిగా ఎమ్మెల్యే ఏలూరిని నియమించారు. దీంతో ఆ కాలనీలో మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి పర్యటించి వరద బాధితుల కష్టాలను చూసి చలించి పోయారు. బాధపడవద్దని ప్రభుత్వం ఆదుకుంటుందని బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రజలకు ఆహార పానీయాలు అందకపోవడంతో వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. వెంటనే మార్టూరులోని క్యాంపు కార్యాలయానికి ఫోన్ చేసి వెంటనే ఆహార ప్యాకెట్లు తయారుచేసి సాయంత్రానికి విజయవాడ పంపాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఏలూరి ఫోన్ కాల్ తో ఆయన సైన్యం కార్యరంగంలోకి దిగింది. ఎమ్మెల్యే ఏలూరి పిలుపుమేరకు టీడీపీ నాయకులు, అనుచరులు మార్టూరు ఎన్నార్ టీడీపీ నాయకులు కార్యరంగంలోకి దిగి అప్పటికప్పుడు సరుకులు కొనుగోలు చేసి వంట మాస్టర్లను పిలిపించి ఆహార పదార్థాలు తయారు చేయించి తెలుగు యువత సహకారంతో డబ్బాలు ప్యాకెట్లలో ఆహారాన్ని నింపారు. దీంతోపాటు వేల సంఖ్యలో వాటర్ బాటిల్స్ సేకరించారు. వీటన్నిటిని ఎమ్మెల్యే ఏలూరి పంపించిన ప్రత్యేక వాహనాల్లో లోడ్ చేసి మంగళవారం సాయంకాలం కి విజయవాడ తరలించే విధంగా ఏర్పాటు చేశారు. చేతిలో ఎంత నగదున్నప్పటికీ ఆహారం మంచినీరు దొరకని పరిస్థితి ప్రస్తుతం విజయవాడలో నెలకొన్నది. దీనిని గమనించిన ఎమ్మెల్యే ఏలూరి వరద బాధితులకు ఆపన్నహస్తం అందించనున్నారు. జీవి మనుగడకు ప్రమాదం ఏర్పడిన పరిస్థితుల్లో ఎమ్మెల్యే ఏలూరి ఆపద్బాంధవుడుగా నిలిచి వారికి అన్న పానీయాలు అందిస్తున్నారు. తాను ఇంచార్జిగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి కష్టాలు రాకూడదని అన్ని తానై వ్యవహరిస్తూ బాధితులకు అండగా నిలుస్తూ వారి మన్ననలు పొందారు. సహాయంగా సేవా తత్పరుడైన ఎమ్మెల్యే ఏలూరిని నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని బాధితులు వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే ఎమ్మెల్యే ఏలూరి పిలుపు తో పలువురు నేతలు వరద బాధితులకు ఆహారం, మంచినీళ్ళు అందించేలా చర్యలు చేపట్టారు.



# కరకట్ట బలహీనపడిన ప్రాంతాలను పరిశీలించి బలోపేతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయా ప్రాంతాలకు వెళ్తున్న ఆహార పదార్థాల వివరాలను ప్రజాప్రతినిధులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరద పరిస్థితిపై అన్ని శాఖల అధికారులతో స్థానిక ఎండిఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కరకట్ట బలహీనపడిన ప్రాంతాలను పరిశీలించి కరకట్ట బలోపేతం చేయాలని మంత్రి రవికుమార్ తెలిపారు. నాణ్యమైన మంచి భోజనం నిర్వాసితులకు అందించాలని అధికారులకు సూచించారు. నాలుగు రోజులుగా అధికారులు పగలు, రాత్రి శ్రమించడం, ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా సమర్థంగా సహాయక చర్యలు చేపట్టారని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. కరకట్ట తెగకుండా బలోపేతం చేయడం అభినందనీయమన్నారు. రహదారిపై పడిన గండ్లు పూడ్చాలన్నారు. లంక గ్రామాలలో విద్యుత్ పునరుద్ధరణకు సిపిడిసిఎల్, ఎస్పీడీసీఎల్ నుంచి 1000 మంది లైన్మెన్లను పంపుతామన్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. లంక గ్రామాల కొరకు 1000 సోలార్ ల్యాంప్ లు ఇస్తామన్నారు. రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు దెబ్బతిన్నాయన్నారు. బోట్లు ప్రయాణిస్తున్నందున విద్యుత్ నిలిపివేసి జనరేటర్ల ద్వారా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. బోట్లలో వెళ్లే వారికి తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరద తగ్గిన తర్వాత విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలన్నారు. వరద తగ్గిన తర్వాత సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే కొరకు ప్రకాశం జిల్లా నుంచి అధికారులను పంపుతామన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణ జీవ జీవాల నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రమాదం పొంచి ఉందని గుర్తించి అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో మరో 48 గంటలపాటు అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇప్పటివరకు అధికారుల టీం వర్క్ చాలా బాగుందని, ఎంతో బాధ్యతతో పనిచేశారని మంత్రి అభినందించారు. ముఖ్యంగా లంక గ్రామాలలోని ప్రజలకు తాగునీరు, వైద్యం, భోజనం సకాలంలో అందించాలన్నారు. అనారోగ్యానికి గురికాకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు శరవేదంగా చేపట్టాలన్నారు. 24 వేల మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రికి భోజనం అందించడం సాహసోపేతమైన చర్యగా అభివర్ణించారు. ఇతర జిల్లాల నుంచి అవసరమైన అధికారులను నియమిస్తామన్నారు. ఇప్పటికే నలుగురు ఉప కలెక్టర్లను నియమించినట్లు తెలిపారు. గత మూడు రోజులుగా రెవెన్యూ, పోలీసులు 24 గంటల పాటు పనిచేస్తున్నారని ప్రత్యేకంగా అభినందించారు. మరో రెండు రోజులు అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు. ముఖ్యంగా కరకట్టకు అనధికారికంగా 65 పైపులైన్లు కొందరు వేయడంతో ఆ ప్రాంతంలో కరకట్ట బలహీన పడిందన్నారు వాటిని తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణానది వరద ఉధృతి 8.64 లక్షల క్యూసెక్కులకు తగ్గడంతో ప్రమాదం కొంతమేరకు తగ్గినట్లేనని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వరద తగ్గిన తర్వాత లంక గ్రామాలలో పేర్కొన్న బురద, చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించడానికి యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. చరిత్రలో ఎన్నడు లేనంతగా కృష్ణానది వరద ప్రవాహం 11.50 లక్షల క్యూసెక్కులకు చేరడంతో 24 హ్యాబిటేషన్లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయన్నారు. అందులో 24 వేలమంది లంక గ్రామాలలోనే ఉండిపోయారని తెలిపారు. ఆ గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా జనరేటర్లు ఏర్పాటు చేసి 750 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. వారికి ఆహార పదార్థాలు అందించడానికి 40 మర బోట్లు నడుపుతున్నామని, 200 లైఫ్ జాకెట్లు కొనుగోలు చేసే సిద్ధంగా ఉంచామన్నారు. 65 మంది గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామన్నారు. కరకట్టలు నాలుగు చోట్ల బలహీనపడి లీక్ అవుతున్నప్పటికీ అధికారులు, గ్రామ ప్రజల సహకారంతో యుద్ధ ప్రాతిపదికన నివారించగలిగామన్నారు. నూతన జిల్లాలో అధికారులు తక్కువమంది ఉన్నప్పటికీ ఉన్న మానవ వనరులతోనే రిస్క్యూ చేసి విపత్తు నుంచి బయటపడ్డామన్నారు. అయినప్పటికీ కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలలో బలోపేతం చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సైనికులు మాదిరిగా నిరంతరం ఆ ప్రాంతంలో కాపలా కాయాలన్నారు. ముఖ్యంగా జల వనరుల శాఖ, పంట కాలువల ఇంజనీర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం సమర్థంగా పని చేసిందని అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోజుకి మూడు పర్యాయాలు బాపట్ల జిల్లా పరిస్థితులపై ఫోన్ లో మాట్లాడుతున్నారని చెప్పారు. అధికారుల పనితీరుపై సీఎం ప్రశంసించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ కూడా ఫోన్లో మాట్లాడి అధికారుల పనితీరును అభినందించారన్నారు. లంక గ్రామాలలోని ప్రజలకు పంపిణీ చేసే భోజనం నాణ్యతలో రాజీ పడరాదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నీట మునిగిన గృహాలు, జలవిగ్బంధంలో చిక్కుకున్న కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఒక కుటుంబానికి 25 కేజీల బియ్యం, నూనె ఒక లెటర్ ప్యాకెట్, కందిపప్పు ఒక కిలో, పంచదార ఒక కిలో, బంగాళదుంపలు ఒక కిలో, ఉల్లిపాయలు ఒక కిలో, చేనేతలు మత్స్యకారులు ఉంటే ఆ కుటుంబాలకు 50 కిలోల బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. లంక గ్రామాలలో 8,600 కుటుంబాలు ఉన్నాయని ప్రాథమికంగా అంచనా వేశామన్నారు. ప్రస్తుతం 9 వేల కుటుంబాలకు సరిపడా సరుకులు సిద్ధంగా ఉంచామన్నారు. ఈరోజు ఉదయం 10 గంటలకల్లా 56 వేల లీటర్లను లంక గ్రామాలకు అందించామన్నారు. 24 వైద్య శిబిరాలు లంక గ్రామాలలో కొనసాగుతున్నాయన్నారు. లంక గ్రామాలలోని పశువుల కొరకు ఇప్పటికే 95 మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందించామని, అదనంగా 400 మెట్రిక్ టన్నులు పశుగ్రాసం తెప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరంతరం పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి పరిస్థితులలో డయేరియా వంటి అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి లంక గ్రామంలో, గృహంలో పేర్కొన్న బురద తొలగించడానికి పంచాయతీ శాఖ అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. దెబ్బతిన్న గృహాలు, ప్రభుత్వ సంక్షేమ భవనాలు, వ్యవసాయ, ఉద్యాన పంటలు, రోడ్లు, బోట్ల నష్టం అంచనాల సర్వే పక్కాగా చేపట్టడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. లంక గ్రామాలలోని ప్రజల సహాయ చర్యల కొరకు అధికారులు ఛాలెంజ్ గా పనిచేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. నిత్యవసర సరుకులు, వైద్యం సకాలంలో అందించేలా చూడాలన్నారు. ఇప్పటివరకు అధికారులు ఎంతో బాగా పనిచేశారని ప్రశంసించారు. సహాయక చర్యలపై పర్యవేక్షణ, చిత్తశుద్ధితో అధికారులు పనిచేస్తే విపత్తు నుంచి పూర్తిగా బయటపడతామని తెలిపారు. వరద తగ్గిన తర్వాత సహాయక చర్యలకు యంత్రాంగం సిద్ధం కావాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. గతంలోకంటే వరద చాలా అధికంగా రావడంతో లంక గ్రామాల ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. వరద తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తులో అధికారులు అవిశ్రాంతంగా పనిచేసే పరిస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు. ప్రజలకు సహాయం అందించడంలో అధికారులు వెనుకాడరాదన్నారు. అధికారికంగా ప్రకటించే వరకు లంక గ్రామాలలోని ప్రజలు ఎలాంటి రాకపోకలు సాగించరాదని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం సమర్థంగా పనిచేస్తుందన్నారు. పోలీసులు నిరంతరాయంగా గ్రామాలలో సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు. అధికారికంగా ప్రకటన విడుదల చేసే వరకు ప్రజలు అటు ఇటు తిరగటానికి వీలులేదని పోలీసులకు ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, యంపి శ్రీ తెన్నేటి కృష్ణా ప్రసాద్, వేమూరు శాసన సభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు జిల్లా ఎస్పీ తుషార్ డూడి,.జిల్లా అధికారులు, ఆర్ డి ఓ లు, తదితరులు ఉన్నారు.

## వినాయక చవితి విగ్రహాలకు పోలీసు అనుమతి తప్పనిసరి

రాజమహేంద్రవరం : వినాయక చవితి పండగ పురస్కరించుకుని జిల్లాలో విగ్రహాలు, పందిరిలు,మండపాలు ఏర్పాటు మరియు నిమజ్జనాలు చేసుకోవలసిన వారికి పోలీసు అనుమతులు తప్పనిసరి అని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ తెలియచేశారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక పోర్టల్ ద్వారా అనుమతులు సులభతరం చేసమని, ఈ పోర్టల్ ను గణేష్ ఉత్సవ నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు – ఘర్షణలకు తావు లేకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి అని తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్సులు వంటివి జరిపినట్లయితే కారకులపై తగిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును. నవరాత్రులలో భాగంగా అన్నింటికీ గణేష్ ఉత్సవ కమిటీల వారిదే పూర్తి బాధ్యత అని జిల్లాలో ఇప్పటివరకు సుమారు 379 విగ్రహాల ఏర్పాటు నిమిత్తం ఆన్లైన్ అప్లికేషన్లు స్వీకరించడం జరిగింది అని,సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాల అనుమతులు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.గణేష్ ఉత్సవ కమిటీలు 7995095800 మొబైల్ నెంబర్ కు వాట్సాప్ ద్వారా మెసేజ్ పంపితే నిరభ్యంతర పత్రం (ఎన్.ఓ.సి) కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల యొక్క మొబైల్ ఫోన్ కు వస్తుంది. ఆ తరువాత ఉత్సవ కమిటీలు వెబ్ సైట్ నందు గణేష్ మంటపం ఏర్పాటు చేయదలచిన కమిటీ సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు వెళ్తుంది. ఎస్.హెచ్.ఓ. ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్నిమాపక శాఖ మరియు విద్యుత్ శాఖల సిబ్బంది ఒక బృందంలా ఏర్పడి మండపం ఏర్పాటు చేయు ప్రదేశమును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటె నిరభ్యంతర పత్రం జారీ చేస్తారు మరియు అనుమతికి అవసరమైన రుసుము వివరాలు తెలియచేస్తారు. నిర్వాహకులు వారికీ దగ్గరలో ఉన్న మీ సేవా కేంద్రం లో తగిన రుసుము చెల్లించి రశీదును వెబ్ సైట్ లో అప్లోడ్ చేసిన తర్వాత ఎస్.హెచ్.ఓ. వాటిని పరిశీలించి వెంటనే నిరభ్యంతర పత్రమును జారీ చేస్తారు. ఈ నిరభ్యంతర పత్రాన్ని నకలు తీసి గణేష్ మండపంలో ఉంచాలి. పోలీస్ బృందం సందర్శన సమయంలో వీటిని తనిఖీ చేస్తారు అని అన్నారు.గణేష్ ఉత్సవ కమిటీలు తప్పక పాటించవలసిన నిబంధనలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా తెలియచేసారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించ దలచినవారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యత అని గుర్తించాలి.పబ్లిక్ ప్రదేశాలు లో విగ్రహాలు ఏర్పాటు చేయువారు పంచాయతీ వారి అనుమతి తీసుకోవాలి.సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే వాళ్ళు అట్టి స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందవలెను.విగ్రహాల ఎత్తు 5 అడుగుల కి మించి ఉండరాదు.విగ్రహాలు ఏర్పాటు చేయు ప్రదేశాల లో ప్రజలకు గాని ట్రాఫిక్ కు గాని ఎటువంటి ఆటంకాలు కలుగజేయరాదు.పోలీస్ స్టేషన్ ద్వారా సంబంధిత %ఇన్రా% వద్ద అనుమతి తీసుకుని మాత్రమే మైక్ లు, సౌండ్ బాక్స్ లు వంటివి పెట్టుకోవాలి.ప్రజలు ఎవరూ ఇబ్బంది పడకుండా సౌండ్ పెట్టాలి. రాత్రి 10.00 గం ల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదు. మండపం లో హుండీలు, విలువైన వస్తువులు పెట్టుకున్న ఏడల వాటి పూర్తి బాధ్యత కమిటీ వారే తీసుకోవాలి. అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ అధికారుల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలి ఎటువంటి షార్ట్ సర్క్యూట్ లకు తావు ఇవ్వకుండా లైటింగ్ వంటివి పెట్టుకోవాలి. ఇతర మతాల వారికి గానీ వారి ప్రార్దన మందిరాలు కి గానీ ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలి. గతం లో కొన్ని చోట్ల వినాయక ఉత్సవాల సందర్భం గా హింసాత్మక ఘటనలు కొట్లాటలు జరిగినవి. విభేదాలకు చోటివ్వకుండా శాంతి కమిటీ లు ఏర్పాటు చేసుకోవాలి.ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ముఖ్యంగా ఉత్సవాలకు సంబంధించి ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలకు, బ్యానర్లకు ఉత్సవ కమిటీ వారే వాటిని తొలగించేంతవరకు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది.గ్రామాలలో వివిధ కూడళ్ళ వద్ద మండపాలను ఏర్పాటు చేసుకుంటున్నామని పోలీసు వారికి తప్పనిసరిగా తెలియజేసి పై నియమాలు అన్నీ తప్పకుండా పాటిస్తామని నోటరీ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలి. ఊరేగింపు తేదీ ముందుగానే పోలీస్ వారికి తెలియజేసి ఊరేగంపు లో ఉపయోగించే వాహనాల, డ్రైవర్ ల రికార్డు లు, ఆధార్ కాఫీ లు పోలీస్ వారికి అందజేయాలి.ఊరేగింపు సమయంలో, నిమజ్జనం చెయ్యడానికి వెళ్ళు సమయంలో మద్యం వంటివి సేవించడం, శాంతి భద్రతలు కి భంగం కలిగించడం వంటివి చెయ్యరాదు అటువంటి వారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోబడును.ఊరేగింపు సమయంలో ఇతర కుల, మత వర్గాలకు గాని మరియు రాజకీయ పార్టీలకు గాని సంబంధించి నినాదాలు చేయడం ప్లకార్డులు, బ్యానర్లు వంటివి ప్రదర్శించడం చేయకూడదు.మహిళలు చిన్నపిల్లలు మరియు వృద్ధులు నిమజ్జనానికి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.ఊరేగింపు మంచి కండిషన్ లో ఉన్న వాహనాలను మాత్రమే ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసుకోవా లి.నిమజ్జనం ఊరేగింపు సమయంలో రంగుల చల్లడం బాణాసంచా పేల్చడం వంటివి చేయరాదు. మద్యం లేదా మరి ఏ విధమైన ఇతర మత్తుపానీయాలు గాని సేవించి నిమజ్జన ఊరేగింపులో పాల్గొన రాదు. ఉల్లంఘించిన ఎడల అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయి అని ఎస్.పి.నరసింహ కిషోర్ హెచ్చరించారు.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఈ విపత్కర పరిస్థితులు: ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి చోటా అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందన్నారు.

**తీవ్రంగా నష్టపోయాం.. ఆంక్షలు లేకుండా పరిహారం అందిచాలి: దివిసీమ రైతులు**

విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం కొంత తగ్గినప్పటికీ.. దివి సీమలో మాత్రం కొనసాగుతూనే ఉంది. వరదలు మిగిల్చిన నష్టం అపారమని అవనిగడ్డ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందజేయాలని కోరారు. వాణిజ్య పంటలు చేతికి రాకముందే నీటిపాలయ్యాయన్నారు. ఆక్వా రంగం కూడా పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాలలో వాణిజ్య పంటలైన అరటి, కంద, పసుపు, మొక్కజొన్న తదితర పంటల ముంపుతో పూర్తిస్థాయిలో నష్టపోయామన్నారు. మరోవైపు అవనిగడ్డ నియోజకవర్గంలో 10 పునరావాస కేంద్రాలు కొనసాగుతున్నాయి. కరకట్టపై పరిస్థితులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కుమారుడు వెంకట్‌రామ్ పర్యవేక్షిస్తున్నారు. దివిసీమలో సుమారు 10 చోట్ల వరకు కరకట్టపైకి వరద నీరు రావడంతో ఇసుక బస్తాలు వేసి అధికారులు, స్థానిక యువకులు కరకట్టను కాపాడుకుంటున్నారు.

## ఇంకా వరదనీటిలోనే విజయవాడ.. ముమ్మరంగా సహాయక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

152 సర్వీసులను దారి మళ్లించారు. తాజాగా 28 రైళ్లు రద్దు చేశారు. దీంతో మొత్తం 500కు పైగా రైళ్లు రద్దయినట్లయింది. వీటిలో సికింద్రాబాద్–విశాఖ వందేభారత్, విశాఖ–సికింద్రాబాద్ వందేభారత్, నాందేడ్ – సంబల్‌పూర్ నాగావళి ఎక్స్‌ప్రెస్, చెన్నై సెంట్రల్ – హౌరా మెయిల్, చెన్నై సెంట్రల్ – విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, విశాఖ–నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి.

**సింగ్‌నగర్‌లో విద్యుత్ పునరుద్ధరణకు మరో రెండు రోజులు!**

విజయవాడలోని అజిత్‌సింగ్‌నగర్, పరిసర కాలనీల్లో వీలున్న చోట్ల ఆస్కా లైట్లు (మొబైల్ టవర్ లైట్లు) ఏర్పాటు చేయాలని ఇంధన శాఖ నిర్ణయించింది. దీంతోపాటు జనరేటర్ల ద్వారా వీధిదీపాలకు విద్యుత్ సరఫరా చేస్తోంది. ముందుజాగ్రత్త చర్యగా వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు రోజుల క్రితమే అధికారులు కరెంట్ నిలిపేశారు. పునరుద్ధరణకు మరో రెండు రోజులు పట్టే అవకాశముంది. కరెంటు ఇస్తే, ప్రమాదాలకు ఆస్కారముందని, ఎర్తింగ్ లోపాలు ఉన్నట్లయితే ఇళ్లలోకి చేరిన వరద కారణంగా ప్రజలు షాక్‌కు గురయ్యే ప్రమాదముందని అధికారులు చెబుతున్నారు.

**బ్యారేజీకి తగ్గుముఖం పట్టిన వరద**

ప్రకాశం బ్యారేజీలో వరద ప్రవాహం గంటగంటకూ తగ్గుతోంది. 11.43 లక్షల నుంచి 8.19 లక్షల క్యూసెక్కులకు తగ్గింది. బ్యారేజీ నుంచి కాల్వలకు 500 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. మరోవైపు గేట్లకు అడ్డుగా ఉన్న బోట్లను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. దీనికోసం కాకినాడ నుంచి నిపుణుల రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

**దాతల కోసం పాయింట్ ఏర్పాటు**

విజయవాడలో వరద బాధితులను ఆదుకునేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్దేశిత పాయింట్ ఏర్పాటు చేశారు. స్వచ్ఛందంగా ఆహారం ఇవ్వాలనుకునే దాతల కోసం ప్రభుత్వం ఈ ఏర్పాటు చేసింది. దీనికోసం ఐఏఎస్ అధికారి మన్‌జీర్‌ను సంప్రదించాలని సూచించింది. 79067 96105 నంబర్‌ను సంప్రదించాలని ప్రభుత్వం తెలిపింది.

## ముంబయి నటి జత్వానీ కట్టడికి జగన్, సజ్జన్ జిందాల్ ప్లాన్ చేశారు: షర్మిల

(మొదటి పేజీ తరువాయి)

ఆస్తి కట్టబెట్టారో జగన్ సమాధానం చెప్పాలి. కాదంబరి జత్వానీ ఓ మహిళ యాక్టర్. ఆమెను మానసికంగా వేధించారు. ఒక మహిళను అడ్డుకునేందుకు ఇంత నీచంగా మారాలా?యాక్టింగ్ ఫీల్డ్‌లోకి వచ్చి ఎదగాలని భావించిన మహిళను మానసికంగా వేధించారు. కేసు పెట్టబోతే అక్రమంగా నిర్బంధించి తొక్కి పడేశారు. ఉన్నతమైన కుటుంబం నుంచి వచ్చిన మహిళను ఇక్కడికి తీసుకొచ్చి అరెస్ట్ చేయడం దుర్మార్గం. జగన్‌కు తెలియకుండానే అప్పటి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వ్యవహరిస్తారా? ఇద్దరు కుమార్తెలున్న జగన్.. జత్వానీకి జరిగిన అన్యాయంపై ఎందుకు ఆలోచించలేదు? ఈ వ్యవహారంపై ఆయన సమాధానం చెప్పాలి. ఆమెకు అండగా ఉండి పోరాటం చేసేందుకు నేను సిద్ధం.

**గుడ్లవల్లేరు ఘటన.. ఫేక్ అని తేలింది**


గుడ్లవల్లేరు కళాశాలలో హిడెన్ కెమెరాల ఘటన ఫేక్ న్యూస్ అని భావిస్తున్నాం. 300 కెమెరాలు పెట్టారని చెబుతున్నా.. ఎందుకు బయట పెట్టలేదు? ఒకవేళ షవర్‌లో పెట్టి ఉంటే నీళ్లు పడితే బ్లర్ అవుతుంది. కాంగ్రెస్ పార్టీ తరఫున మా టీమ్స్ వెళ్లి సర్వే చేస్తే అంతా ఫేక్ అని తేలింది. ఒకవేళ కెమెరాలు పెట్టినట్లు ఎవరైనా నిజాలు బయటికి తీస్తే బాధితుల తరఫున పోరాడతా” అని షర్మిల అన్నారు.

# టీడీపీ ఖాతాలో పెద్ద కార్పోరేషన్.. అదిరిపోయే ట్విస్ట్ ఇది..!

అమరావతి : ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అన్ని వైసిపి చేజారిపోతున్నాయి.కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వరుస పెట్టి కూటమి పార్టీలలో చేరిపోతున్నారు. ఎక్కువమంది తెలుగుదేశం.. ఆ తర్వాత జనసేన పార్టీలో చేరుతున్నారు. ఈ క్రమంలోనే ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కూడా ఇప్పుడు వైసీపీ నుంచి చేజారి తెలుగుదేశం పార్టీ ఖాతాలో పడేందుకు రంగం సిద్ధమవుతోంది.ఏలూరు కార్పొరేషన్ లో మొత్తం 50 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వీరిలో 47 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే. తెలుగుదేశం నుంచి ముగ్గురు కార్పొరేటర్లు విజయం సాధించారు.2014లో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ నుంచి మేయర్ అయిన తెలుగుదేశం నాయకురాలు ఎస్కే నూర్జహాన్ ఆ తర్వాత 2021లో వైఎస్ఆర్ కాంగ్రెస్ నుంచి మళ్లీ మేయర్ అయ్యారు. ఆమె భర్త ఎస్ఎంఆర్ పెదబాబు కూడా మున్సిపల్ కార్పొరేషన్ సభ్యుడు అయ్యారు.

అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో.. మేయర్ నూర్జహాన్, ఆమె భర్త పెదబాబు ఇద్దరు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే 14 మంది వైసిపి కార్పొరేటర్లు కూడా తెలుగుదేశంలో చేరారు. కొత్తగా టీడీపీలోకి వచ్చిన 15 మందితో పాటు.. పార్టీ తరఫున గెలిచిన ముగ్గురు మొత్తం కలిసి 18 మంది కార్పొరేటర్లు ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో ఉన్నట్టు అర్థం అయింది.కార్పొరేషన్పై కూటమి జెండా ఎగరాలంటే.. మరో 9 మంది సభ్యులు వీరితో కలవాలి. ఒకేసారి 14 మంది కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. త్వరలోనే మరో పదిమంది వైసిపి కార్పొరేటర్లు కూడా తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొనేందుకు రంగం సిద్ధమవుతోంది. అదే జరిగితే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కీలకమైన పెద్ద కార్పొరేషన్ గా ఉన్న ఏలూరు కార్పొరేషన్.. తెలుగుదేశం పార్టీ ఖాతాలో పడినట్టు అవుతుంది.

# చీకటి పొర చీల్చండి..



అమరావతి :మధ్య వయసు దాటాక చాలామందిలో కంటికి వచ్చే సమస్యల్లో ముఖ్యమైనది క్యాటరాక్ట్. ఈ సమస్యనే వాడుకభాషలో కంటిలో వచ్చే తెల్లముత్యం అనీ, పువ్వు రావడం, పొర రావడం అని అంటుంటారు.ప్రపంచవ్యాప్తంగా 60 శాతం మందిలో క్యాటరాక్ట్ వల్ల అంధత్వం వస్తోంది. ఇప్పటికీ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో మధ్యవయసులోనే అంధత్వానికి దారితీసే కారణాల్లో ఇదీ ఒకటి. దీనికి కారణాలూ, చికిత్స ఏమిటో తెలుసుకుందాం.

**సాధారణంగా వృద్ధాప్య దశలోనే వచ్చే ఈ క్యాటరాక్ట్...**

ఇటీవల చాలామందిలో చాలా చిన్నవయసులోనే వస్తోంది. అంధత్వానికి దారితీసే అంశాల్లో క్యాటరాక్ట్ కూడా ఒకటి అని తెలిసినప్పటికీ, సాధారణ శస్త్రచికిత్సతో దీన్ని సరిదిద్దడం సాధ్యమైనప్పటికీ మారుమూల పల్లెవాసుల్లో దీనిపై అంతగా అవగాహన లేకపోవడంతో ఇప్పటికీ దీని వల్ల అంధులయ్యేవారి సంఖ్య ఎక్కువగానే ఉంది. సర్జరీ ద్వారా ఈ పరిస్థితిని పూర్తిగా సరిదిద్ది, దీని ద్వారా వచ్చే అంధత్వాన్ని నివారించడం నూటికి నూరు పాళ్లు సాధ్యమే. అదెలాగో చూద్దాం.

**క్యాటరాక్ట్ అంటే ఏమిటి, అందుకు కారణాలు...**

కంట్లో ఉండే పారదర్శకమైన లెన్స్ పారదర్శకంగా ఉన్నంతసేపే కాంతి నిరాటంకంగా లోపలికి ప్రవేశించి రెటీనా తెరను చేరుకుంటుంది. అయితే కొన్ని కారణాల వల్ల లెన్స్ తన పారదర్శకత కోల్పోయే ప్రమాదముంది. అవి... పెరిగే వయసు, లేదా ఏదైనా ప్రమాదాలు వంటి కారణాలతో ఈ లెన్స్ క్రమంగా మసక మసకబారిపోతూ తన పారదర్శకతను కోల్పోతుంది. దాంతో లెన్స్ గుండా కాంతి సాఫీగా ప్రయాణించడం సాధ్యం కాదు. ఫలితంగా క్రమంగా చూపు మసకబారుతుంది. ఈ కండిషన్నే క్యాటరాక్ట్ అంటారు.

**చికిత్స...:** క్యాటరాక్ట్ ఉన్నవారికి కంట్లో పారదర్శకత కోల్పోయిన లెన్స్ను తొలగించి, దాని స్థానంలో కృత్రిమ (ఆర్టిఫిషియల్) లెన్స్ (ఐఓఎల్ / ఇంట్రా ఆక్యులార్ లెన్స్)ను అమర్చడం ద్వారా చికిత్స చేసేవారు. అయితే గతంలో ఈ లెన్స్ను తొలగించేందుకు దాదాపు 13-14 ఎం.ఎం. మేరకు కోత పెట్టేవారు. తర్వాత ఈ గాయానికి కుట్లు వేసేవారు. కాల క్రమంలో శస్త్రచికిత్సల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. అక్రిలిక్ టెక్నాలజీలో వచ్చిన మార్పులతో కృత్రిమ లెన్స్ను రూపొందించారు. పాత స్వాభావిక (నేచురల్) లెన్స్ స్థానంలో దీన్ని అమర్చుతారు. దీంతో ఆపరేషన్ తర్వాత కనుచూపు పూర్తిగా మెరుగవుతుంది.

**ఫ్యాకో ఎమల్సిఫికేషన్... (పీఈ):**కాటరాక్ట్ చికిత్సలో ఫ్యాకో ఎమల్సిఫికేషన్ అనేది ఒక ఆధునిక ప్రక్రియ. ఇందులో అల్ట్రా సౌండ్ ఎనర్జీ సహాయంతో లెన్స్ను చిన్న చిన్న ముక్కలుగా చేసి, చిన్న రంధ్రం ద్వారా క్యాటరాక్టస్ లెన్స్ (క్యాటరాక్ట్కు గురైన లెన్స్)ను తొలగిస్తారు. అదే చిన్న రంధ్రం ద్వారా ఫోల్డబుల్ అక్రిలిక్ ఇంట్రాక్యులార్ లెన్స్ను కంటిలోపల అమర్చుతారు. దీనికి కేవలం 2 – 3 ఎం.ఎం. గాటు సరిపోతుంది. కుట్లు వేయాల్సిన అవసరం కూడా ఉండదు. గాటు చిన్నది కావడం వల్ల గాయం మానేందుకు పట్టే సమయం కూడా తక్కువ. ఈ ప్రక్రియలో రిస్క్ కూడా చాలా తక్కువ. దీనిలో కన్ను ఎర్రబారడం, కళ్ల మంట చాలా తక్కువ. ఫలితంగా బాధితులు చాలా త్వరగా తమ వృత్తి, ఉద్యోగాలకు వెళ్లవచ్చు.

**ఫెమ్టో లేజర్ చికిత్స:**త్యాధునికమైన ఫెమ్టో లేజర్ సాంకేతికత ఇప్పుడు క్యాటరాక్ట్కు మరో చికిత్స. ఇందులో కాటరాక్టస్ లెన్స్ తాలూకు పరిమాణం, మందం వంటి అంశాలను ఓసీటీ టెస్ట్ ద్వారా కొలిచి లేజర్ చికిత్స ద్వారా అవసరమైనంత పరిమాణంలో ముక్కలు చేసి ఆ మేరకే లెన్స్ను తొలగిస్తారు. కచ్చితత్వం, భద్రత... ఈ రెండూ ఈ ప్రక్రియలో ప్రధాన భూమిక పోషిస్తాయి.

**లెన్స్లలో మరెన్నో రకాలు...**

లెన్స్లలో మోనోఫోకల్, బైఫోకల్, ట్రైఫోకల్, టోరిక్ అనేవి కూడా కొత్తగా వచ్చాయి. ఇవి పేషెంట్ అవసరాలను బట్టి అమర్చుతారు.

**మత్తు అవసరం లేదు.. నొప్పీ ఉండదు..**

ఫ్యాకో చికిత్సలోనూ, లేజర్ చికిత్సలోనూ గతంలోలా పూర్తిగా మత్తు ఇవ్వాల్సిన అవసరం కూడా లేదు. కేవలం లోకల్ అనస్థీషియాగా చుక్కల మందు వేసి వెంటనే చేసేందుకు అవకాశం ఉంది. అంతేకాదు... గత ప్రక్రియలతో పోలిస్తే నొప్పి కూడా తక్కువే.

**కొనసాగుతున్న పరిశోధనలు...**

ఫ్యాకో ఎమల్సిఫికేషన్, ఫెమ్టో లేజర్ దగ్గరే పురోగతి ఆగిపోలేదు. మరింత నాణ్యమైన, సమర్థమైన కృత్రిమ లెన్స్ల కోసం కృషి కొనసాగుతూనే ఉంది. ఇందులో ఇంట్రా ఆక్యులార్ లెన్స్ మరింత ఆధునికమైనవి.

# రూ. 70 వేల కోట్లతో వాటి నిర్మాణానికి ఆమోదముద్ర వేయనున్న డీఏసీ

న్యూఢిల్లీ : సైన్యానికి అవసరమైన కీలకమైన ఆయుధాల కొనుగోళ్లను పర్యవేక్షించే డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్(డీఏసీ) మంగళవారం సమావేశం కాబోతోంది. ఇందులో ప్రధానంగా విమాన వాహక నౌక( ఎయిర్ క్రాఫ్ట్ క్యారియన్) ఐఎన్ఎస్ విక్రాంత్ కోసం 26 రాఫెల్ మెరైన్ రకం విమానాలను కొనుగోలు చేయాలని, అందుకు అవసరమైన తుది అనుమతులు జారీ చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.తుది సవరణను ఆమోదించిన తర్వాత రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షతన కౌన్సిల్, వ్యయ చర్చల కమిటీని సమావేశపరుస్తుంది.నౌకాదళానికి రాఫెల్-ఎం యుద్ధవిమానాలను వీలైనంత త్వరగా మోహరించాల్సిన అవసరం ఉంది. అయితే డీఆర్డీఓ తయారు చేసిన %ాజుజూూ% రాడార్లను రాఫెల్ మెరైన్ రకం వాటికి బిగించాల్సిన విషయంలో చర్చలు కొలిక్కి రాకపోవడంతో దీనిపై డీఏసీలో తుది నిర్ణయం తీసుకోబోతున్నారు. ఈ రాడార్లను ఏకీకృతం చేయడానికి అయ్యే ఖర్చు తో ప్రాజెక్ట్ ఆలస్యం అవుతోంది. మరో విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్యలో మిగ్-29కె యుద్ధవిమానాలు ఎక్కువ సంఖ్యలో లేవని, వాటిని అప్గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉన్నందున తమకు తక్షణమే రాఫెల్-ఎమ్ ఫైటర్లు అవసరమని నౌకాదళం ప్రభుత్వాన్ని కోరింది. భారత నావికా దళం ఇంతకుముందే వివిధ దేశాలకు చెందిన యుద్ధ విమానాలను పైలెట్ ప్రాజెక్ట్ కింద పరీక్షించి, రాఫెల్ మెరైన్ రకం తమ అవసరాలకు సరిపోతుందని ప్రభుత్వానికి నివేదించాయి.ఇదే సమావేశంలో భారత నావికా దళానికి అవసరమైన ఏడు స్టెల్త్ ఫ్రిగేట్ ల నిర్మాణానికి కూడా ఆమోదముద్ర పడే అవకాశం కనిపిస్తోంది. ప్రాజెక్ట్ 17బీ కింద వీటిని నిర్మించడానికి ఒప్పందాలు జరుగుతున్నాయి. వీటికి దాదాపు రూ. 70 వేల కోట్లు కేటాయించనున్నారు. ఇవి దాదాపు 8 వేల టన్నులు బరువుతో మెరుగైన స్ట్రైక్ సామర్థ్యం కలిగి ఉంటాయి.

**భారత నావికాదళ సామర్థ్యాలను మెరుగుపరచాలి**

రాఫెల్-ఎమ్ యుద్ధ విమానాలతో పాటు, తయారీదారు జనరల్ అటామిక్స్ నుంచి 41 %హీు 9దీ% ప్రిడేటర్ సాయుధ డ్రోన్లను కొనుగోలు చేయనుంది. మరో మూడు కల్వరి-క్లాస్ జలాంతర్గాములు నిర్మాణం జరుపుకోబోతున్నాయి. స్వదేశీ నిర్మాణాలతో భారత నావికాదళం రాబోయే కొద్ది నెలల్లో బలోపేతం అవుతుంది. ఈ సంవత్సరం చివరి నాటికి ఇవి అన్నింటికి ఆమోదం



లభిస్తాయనే అంచనాలు ఉన్నాయి.హిందూ మహా సముద్రం, ఫసిఫిక్ లో చైనా దుందుడుకుగా వ్యవహరించడం, జపాన్, ఫిలిప్పిన్స్ లపై పీఎల్ఏ దౌర్జన్యానికి దిగడంతో న్యూఢిల్లీ కూడా అప్రమత్తమైంది. భారత్ చుట్టూ ఉన్న బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంక పాకిస్తాన్, జిబౌటీ, కంబోడియా లాంటి దేశాలలో చైనా తన నావికా స్థావరాలను ఏర్పాటు చేసుకుంది. తరుచూ హిందూ మహాసముద్రాల్లో చైనా సబ్ మెరైన్ లు , పరిశోధన నౌకలు రావడంతో భారత్ కూడా తప్పనిసరిగా తన బలాన్ని పెంచుకోవాల్సిన పరిస్థితి. ప్రస్తుతం భారత్ వద్ద కేవలం 18 సబ్ మెరైన్లు మాత్రమే ఉన్నాయి. ఈ మధ్య మరో 24 సబ్ మెరైన్లు నిర్మించడానికి ఆమోదం తెలిపింది. ఇవి కూడా నావికాదళానికి హాజరైతే పీ5 దేశాల తరువాత అత్యధిక సబ్ మెరెన్లు కలిగిన దేశంగా భారత్ అవతరిస్తుంది. ఇందులో మరో రెండు అణు శక్తితో నడిచే సబ్ మెరైన్లు కూడా ఉన్నాయి. ప్రస్తుతం భారత్ వద్ద ఐఎన్ఎస్ అరిహాంత్, ఐఎన్ఎస్ అరిఘూత్ అణు శక్తితో నడిచే సబ్ మెరైన్లు ఉన్నాయి.భారతదేశానికి రక్షణ కోసం అవసరమైన ఏదైనా సైనిక సామగ్రిని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామని అమెరికా హామీ ఇచ్చింది. యుద్ధ విమానాలు, దీర్ఘ-శ్రేణి క్షిపణి వ్యవస్థలు మరియు నీటి అడుగున డ్రోన్ల తయారీకి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలకు ఫ్రెంచ్ ప్రభుత్వం మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఫ్రెంచ్ నుంచి ఇప్పటికే భారత వైమానిక దళం 36 రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేసింది.

# బ్రూనైకు తొలి భారత ప్రధాని..ఆ రంగాలే టార్గెట్..!

న్యూఢిల్లీ : మూడవసారి అధికారంలోకి వచ్చాక ప్రధాని మోదీ పలు దేశాలతో సత్సంబంధాలు పెంపొందించుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఉక్రెయిన్తో పాటు పలు దేశాల్లో పర్యటించి ఆ దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.తాజాగా ప్రధాని మోదీ సెప్టెంబర్ 3,4వ తేదీల్లో బ్రూనై,సింగపూర్ దేశాల్లో పర్యటిస్తారు. ఈ రెండు దేశాల పర్యటనల్లో మోదీ ఏ అంశాలపై చర్చిస్తారు..?ప్రధాని నరేంద్ర మోదీ బ్రూనై పర్యటనకు బయలుదేరి వెళ్లారు. బ్రూనైలో పర్యటించిన తొలి భారత ప్రధానిగా మోదీ నిలుస్తారు. ఈ పర్యటనలో ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక చర్చలు జరపనుండటంతో ఇటు దేశీయ మీడియా అటు అంతర్జాతీయ మీడియా సైతం ఆసక్తి చూపుతున్నాయి. బ్రూనై సుల్తాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఆదేశంలో పర్యటించనున్నారు. భారత్ బ్రూనై దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.మియన్మార్ వేదికగా 2014లో జరిగిన ఆసియన్ సదస్సులో బ్రూనై సుల్తాన్ హస్సనల్ బోల్కియాతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఇక ఆ సమావేశం జరిగిన పదేళ్లకు మళ్లీ ప్రధాని మోదీ సుల్తాన్తో సమావేశం కానున్నారు. ఈ ఏఢాది జూలైలో విదేశాంగ మంత్రి జైశంకర్ బ్రూనై విదేశాంగ మంత్రితో లావోస్ వేదికగా జరిగిన ఆసియన్ సదస్సులో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 40 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఇరువురు కలిసి ఒక లోగో కూడా ఆ సమయంలో ఆవిష్కరించారు.ఇక ప్రధాని మోదీ బ్రూనై పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబం ధాలు బలోపేతం, అంతరిక్షం మరియు రక్షణ రంగాల్లో సహాయ సహకారాలు ప్రధాన అజెండాగా ఉండనున్నాయి. ఇప్పటికే అంత రిక్షరంగంలో భారత్ బ్రూనై దేశాల మధ్య చాలా ఒప్పందాలు ఉన్నాయి .బ్రూనైలో భారత్కు చెందిన టెలిమెట్రీ సంస్థ కూడా ఉంది. ఎనర్జీ భద్రతపై అంటే ముడిచమురు, హైడ్రోకార్బన్స్ రంగంలో దృఢమైన బంధం కోసం భారత్ బ్రూనై దేశాలు ఒక్కటి కానున్నాయి.ప్రస్తుతానికి బ్రూనై నుంచి భారత్ 270 మిలియన్ డాలర్లు విలువ చేసే ముడిచమురును భారత్ దిగుమతి చేసుకుంటోంది. ఇక "యాక్ట్ ఈస్ట్ పాలసీ"కి భారత్కు మద్దతుగా బ్రూనై నిలిచింది. ఇక రక్షణ రంగానికి వస్తే బ్రూనైతో కలిసి సంయుక్తంగా డిఫెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా చర్చలు జరుపుతున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. భారత నావికా దళం కోస్ట్ గార్డ్ నౌకలు బ్రూనైకు తరచూ వెళుతుంటా యి.జూన్ 2024 బ్రూనైలో ఆదేశ త్రివిధ దళాలు నిర్వహించిన డిఫెన్స్ ఇండస్ట్రీ ఎక్స్పొజియన్లో భారత్కు చెందిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఎంకేయూ లిమిటెడ్లు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా భారత్ ఏర్పాటు చేసిన స్టాల్స్ను సుల్తాన్ హాజీ హస్సనల్ బోల్కియా, క్రౌన్ ప్రిన్స్ అల్-ముహతదీ బిల్లాహ్ సందర్శించి భారత కంపెనీలపై ప్రశంసలు కురిపిం చారు. ఇక బ్రూనైలో 4,50,500 మందితో కూడిన జనాభా ఉండగా అందులో భారతీయుల సంఖ్య 14,500. వీరిలో చాలామంది ఆయిల్, గ్యాస్, కన్స్ట్రక్షన్, రీటెయిల్ బిజినెస్లో పనిచేస్తూ అక్కడే స్థిరపడిపోయారు.

# వరదల సమయంలో మళ్లీ తెరమీదకు ముంబై నటి కాదంబరీ జెత్వానీ కేసు!

అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాలు వరదల వేళ ఊహించని రాజకీయం కొనసాగుతుంది. ఏపీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో అనేక జిల్లాలు ముంపుకు గురయ్యాయి.ముఖ్యంగా విజయవాడ నగరంలోని అనేక కాలనీలు నీట మునిగాయి.. దీంతో వరద సహాయక చర్యలను చేపట్టిన ఏపీ ప్రభుత్వం నిర్విరామంగా వరద సహాయక చర్యలలో పాల్గొంటుంది.

**విపత్తు సమయంలో రంగంలోకి చంద్రబాబు**

విజయవాడ ముంపు బాధితుల కోసం రంగంలోకి దిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు వార్డుల వారీగా మంత్రులను ఐఏఎస్, ఐపిఎస్ అధికారులను రంగంలోకి దింపి వరద సహాయక చర్యలను చేపడుతున్నారు. విపత్తు నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ నుంచి 24 గంటలు 8 మంది ఐఏఎస్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు.

**విజయవాడ లో కొనసాగుతున్న వరద సాయం**

వరద ముంపు ప్రాంతాల్లో శరవేగంగా ప్రభుత్వ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆరు హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా ఆహారాన్ని, నీటిని, పాలు, పండ్లు, బిస్కెట్స్, మెడిసిన్స్ పంపిణీ చేస్తున్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి మొదటి ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం ఆ దిశగా తీవ్రంగా కృషి చేస్తుంది. ఇప్పటికే 43,417 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు .197 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. విజయవాడలో సహాయక చర్యలలో 48 ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు నిర్విరామంగా సేవలు అందిస్తున్నాయి.

**నటి కాదంబరి జెత్వానీ కేసుపై వైసీపీ పోస్ట్**

ఇదిలాఉంటే ఏపీలో వరదల సమయంలో ప్రజలకు అందించాల్సిన సహాయ సహకారాలను పక్కనపెట్టి ముంబైనటి కాదంబరి జెత్వానీ కేసుపైన పోలీసులు ఫోకస్ చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతాతో పాటు, సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ పెట్టింది. గత నాలుగు రోజులుగా ప్రజలు



వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుంటే విజయవాడ కమిషనర్ రాజశేఖర్ నేతృత్వంలోని నగర పోలీస్ శాఖ దృష్టి మాత్రం అక్కడలేదని పేర్కొంది.

**నటి కాదంబరి జెత్వానీ కేసులో నిమగ్నమైన పోలీసులు**

వరద సహాయక చర్యల పైన వారి ఫోకస్ లేదంటూ పేర్కొంది. వరద సహాయక చర్యల వైపు దృష్టిసారించి పోలీసులకు దిశానిర్దేశం చేయడం కంటే కమిషనర్ రాజశేఖర్ మరియు ఆయన బృందం ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసులో నిమగ్నమై ఉన్నారని నాలుగు రోజులుగా వీరు ఈ కేసు పైనే దృష్టి పెట్టారని ఆ పోస్టులో వెల్లడించింది. తీవ్రమైన విపత్తు ఉన్న సమయంలో కూడా కేసు పై అసాధారణ దృష్టి కేంద్రీకరించబడుతుందని పేర్కొంది.

**ఈ కేసు వెనుక అంతర్లీనంగా రాజకీయ ఉద్దేశం ఉందని ఆరోపణ**

వరద బాధిత జనాభా యొక్క క్లిష్టమైన పరిస్థితులను అర్థం చేసుకొని తక్షణ అవసరాలను అందించే బదులు అసలు ఎలాంటి ఆధారాలు లేకుండా కాదంబరి జత్వాని కేసును తయారు చేసే పనిలో నిమగ్నమైందని ఆరోపించింది. దీని వెనక అంతర్లీనంగా ఉన్న రాజకీయ ఉద్దేశాలు కనిపిస్తున్నాయని పోస్ట్ చేసింది. సంక్షోభ సమయంలో పోలీసుల నాయకత్వం యొక్క ప్రాధాన్యత ఇప్పుడు ఆందోళన కలిగిస్తుందని ఆ పోస్టు ద్వారా వెల్లడించింది వైసిపి.


# చంద్రబాబు తీవ్ర హెచ్చరికలు-ఎవర్నీ వదలను-మంత్రులైనా వేటు తప్పదు...!



అమరావతి :ఈసారి ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చాలా కూల్ గా కనిపిస్తున్న సీఎం చంద్రబాబు.. ఇవాళ మాత్రం ఆగ్రహంతో ఊగిపోయారు. ముఖ్యంగా తాను మూడు రోజులుగా విజయవాడ వరద ప్రాంతాల్లో బస చేసి మరీ పర్యటనలు చేస్తుంటే అధికారులు, మంత్రులు మాత్రం సాకులు చెప్పి తప్పించుకోవడంపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇవాళ నిర్వహించిన సమీక్షలో అధికారులు, మంత్రుల్ని ఆయన కడిగిపారేశారు.వరదల నేపథ్యంలో అధికారుల పనితీరుపై ఇప్పటికే అసంతృప్తిగా ఉన్న చంద్రబాబు.. ఇవాళ వారిపై మరింత సీరియస్ అయ్యారు. వ్యవస్థకు పక్షవాతం వచ్చిందని, అన్నీ సరిచేస్తానంటూ అధికారుల్ని హెచ్చరించారు. విపత్తు నిర్వహణలో విఫలమైతే మంత్రులపైనా వేటు తప్పదంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చేశారు. వరద సహాయక చర్యల్లో మంత్రులు కనిపించకపోవడంపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో చంద్రబాబు హెచ్చరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.బెజవాడ వరద సహాయక చర్యల్లో వైసీపీ అనుకూల అధికారులు అలసత్వం వహిస్తున్నారంటూ ఇప్పటికే మంత్రులు సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా వీఆర్ లో ఉంచిన అధికారుల్ని వరద సహాయక చర్యలకు పంపించడం వల్లే బాధితులకు ఆహార సరఫరా ఆలస్యమైందన్న ఆరోపణలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్లిష్ట పరిస్థితుల్లో వివాదాస్పద అధికారులకు బాధ్యతలు అప్పగించడం మంచి ఉద్దేశంతో జరిగిందా? లేక ఓవర్ లుక్లో అయిందా? అనేది పరిశీలిస్తున్నామని తెలిపారు. ఏ రకంగా బాధ్యతలు అప్పగించినా పని చేయాలనే మానవత్వం సదరు అధికారులకు ఉండదా? అని ప్రశ్నించారు. ఇవాళ జక్కంపూడిలో విధులు సరిగ్గా నిర్వహించని ఓ అధికారిని సస్పెండ్ చేసినట్లు చంద్రబాబు తెలిపాం

# మేడారం అడవుల్లో వింత.. ఒకేసారి నేల కూలిన 50వేలకుపైగా మహా వృక్షాలు..!

హైదరాబాద్ : తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లా ఏటూరునాగారం – మేడారంలోని అడవుల్లో, అరుదైన సంఘటన చోటు చేసుకుంది. కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఆడవి తల్లి వణికిపోయింది.రాత్రికి రాత్రి 50,000 పైగా చెట్లు ఒకే సమయంలో కుప్పకూలిపోయాయి. ఈ సంఘటన తాడిచెర్ల, తామిడేరు ప్రాంతాల మధ్య జరిగింది. ఒకేసారి నేలమట్టమైన 50 వేలకు పైగా చెట్లు దాదాపు 2 కిలోమీటర్ల పరిధిలో విస్తరించాయి. చెట్లు ఒకే మార్గంలో కూలడం పట్ల వాతావరణ శాఖ తోపాటు అటవీశాఖ అధికారులు ఈ సంఘటనపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఆగస్టు 31వ తారీఖున సాయంత్రం 5:30 నుండి రాత్రి 7 గంటల మధ్య మేడారం అడవుల్లో ఒక్కసారిగా అలజడి. పెద్ద ఎత్తున గాలి దుమారం. మహావృక్షాలు సైతం చిగురుటాకులా వణికిపోయాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 50వేలకు పైగా వృక్షాలు నేల కూలాయి. ఇదంతా వాతావరణంలో ఏర్పడిన మార్పులే కారణం అంటున్నారు నిపుణులు. ఇదంతా టోర్నడోలు వల్ల జరిగి ఉండవచ్చు అని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా, టోర్నడోలు ఒక స్పష్టమైన మార్గంలో సాగే గాలుల



ధాటికి చెట్లు కూలిపోతాయి. అయితే, ఇలాంటి ప్రతికూల వాతావరణంలో గాలుల వేగం గంటకు 120 కిలోమీటర్ల వరకు ఉండి, అంతే వేగంగా తిరిగినట్లు అనిపించింది. ఈ టోర్నడోలు టెక్నికల్గా అనేక కారకాల వల్ల ఏర్పడుతుందనీ, వీటిలో అధిక వేగంతో కూడిన గాలులు, అవీ సంభవించే మార్గంలో అనేక చెట్లు కూలిపోవడం ఒక భాగమని నిపుణులు చెబుతున్నారు.అధ్యయనం చేయాలని నిర్ణయించింది.

# పిఠాపురంలో మరోసారి వర్మకు అవమానం..!



అమరావతి : పిఠాపురం టీడీపీ ఇన్ చార్జ్, మాజీ ఎమ్మెల్యే వర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన ఈసారి పవన్ కళ్యాణ్ కోసం తన సీటునే త్యాగం చేశారు. తనకు పార్టీలో కీలక పదవీ దక్కుతుందని భావించారు. పార్టీలో ఉంటే తప్పకుండా పదవులు అవే వస్తాయని నమ్మారు. అయితే ఆయన పై కొందరూ జనసేన నేతలు వివాదస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. వరలక్ష్మీ వ్రతం రోజు అమ్మవారు దర్శనానికి ఆలయ అధికారులు నాకు అవకాశం ఇవ్వలేదని తెలిపారు. అలాగే అమ్మవారు ఆగ్రహానికి గురి కాకూడదని ఉద్దేశంతో మా కార్యకర్తలతో ఈరోజు అమ్మ దర్శనం చేసుకున్నామని వెల్లడించారు. వరలక్ష్మీ వ్రతానికి సంబంధించి టీడీపీ నాయకులు గాని, కార్యకర్తలకు కానీ ఎటువంటి కూపన్లు ఇవ్వలేదని తెలిపారు. ఆ రోజు భక్తులు అధికంగా వస్తారని కనీసం పూజకి కూడా ఆహ్వానం కూడా లేదన్నారు. కొందరూ టీడీపీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు అది మంచి పద్ధతి కాదన్నారు టీడీపీ నేత వర్మ.

# రాజకీయ సన్యాసమా? టిడిపిలోకా? ధర్మాన పయనమెటు?



అమరావతి : మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు వైసీపీకి దూరమేనా? ఆయన పార్టీలో కొనసాగరా? రాజకీయాల నుంచి నిష్క్రమించాలని భావిస్తున్నారా? లేకుంటే మరో పార్టీలో చేరాలనుకుంటున్నారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. పార్టీ ఓటమి నుంచి ఆయన బయటకు కనిపించడం లేదు. ఇంటి నుంచి బయటకు రావడం లేదు. కనీసం ఓటమి పై సమీక్షించలేదు. ఒక్క ప్రకటన చేయడం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడం లేదు. నిన్నటికి నిన్న శ్రీకాకుళంలో జరిగిన వైయస్సార్ వర్ధంతి కార్యక్రమానికి కూడా హాజరు కాలేదు. స్థానికంగా ఉన్నా అటువైపుగా చూడడం లేదు. దీంతో ఆయన రాజకీయాలకు గుడ్ బై చెబుతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. మరోవైపు కుమారుడి కోసం టిడిపిలో చేరతారని కూడా టాక్ నడుస్తోంది. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో ఆయన వైసీపీలోకి వెళ్లాల్సి వచ్చిందని.. కానీ అక్కడ ఏమంత కంఫర్ట్ గా లేరన్నది గత కొద్దిరోజులుగా వినిపిస్తున్న మాట. అందుకే ఇప్పుడు పార్టీ పరిస్థితి బాగా లేకపోవడంతో.. తన మనసులో ఉన్న మాటను బయటపెట్టారని.. పార్టీ నుంచి బయటకు వస్తారని ప్రారంభమైంది.

**రాజశేఖర్ రెడ్డి కి సమకాలీకుడు**

ధర్మాన ప్రసాదరావు వైయస్ రాజశేఖర్ రెడ్డికి సమకాలీకుడు. 2003లో పాదయాత్ర చేసిన సమయంలో ధర్మాన ప్రసాదరావు రాజశేఖర్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడిగా మారారు. ఆ ఎన్నికల్లో నరసన్నపేట ను వదిలి శ్రీకాకుళం నుంచి పోటీ చేసి గెలిచారు ప్రసాదరావు. ఉమ్మడి రాష్ట్రంలో అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖను అప్పగించారు రాజశేఖర్ రెడ్డి. ఆయన బతుకు ఉన్నంతవరకు ఒక వెలుగు వెలిగారు. కానీ జగన్ పుణ్యమా అని ధర్మాన ప్రసాదరావు చరిత్ర మసకబారుతూ వచ్చింది. తప్పనిసరి పరిస్థితుల్లో ఆయన జగన్ వెంట నడవాల్సి వచ్చింది.

**జగన్ వైఖరిని తప్పు పట్టిన నేత**

కాంగ్రెస్ పార్టీని విభేదించారు జగన్. సొంతంగా వైసీపీని ఏర్పాటు చేశారు. దానిని తీవ్రంగా తప్పు పట్టారు ధర్మాన ప్రసాదరావు. అప్పటికే ఆయన మంత్రిగా ఉన్నారు. జగన్ ను టార్గెట్ కూడా చేసుకున్నారు. అయితే రాష్ట్ర విభజన పుణ్యమా అని కాంగ్రెస్ పార్టీ ఏపీలో దారుణంగా నష్టపోయింది. అదే సమయంలో వైసీపీ ఆవిర్భవించింది. అప్పటివరకు జగన్ ను తిట్టిన ధర్మాన అదే పార్టీలోకి వెళ్లాల్సి వచ్చింది. అది రాజకీయంగా కూడా మైనస్ గా మారింది. 2014 ఎన్నికల్లో ధర్మాన ప్రసాదరావు వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసినా ఓటమి తప్పలేదు. పోనీ జగన్ విడిచిపెడతామని భావించినా ప్రత్యామ్నాయం లేదు. దీంతో 2019 ఎన్నికల్లో గెలిస్తే మంత్రి పదవి ఇస్తారని భావించి వైసీపీలో కొనసాగారు ధర్మాన ప్రసాదరావు.

**ఆది నుంచి అసంతృప్తిగానే**

2019 ఎన్నికల్లో జగన్ ప్రభంజనంలో గెలిచారు ధర్మాన ప్రసాదరావు. కానీ ఆయనకు కాకుండా సోదరుడు ధర్మాన కృష్ణ దాస్ ను క్యాబినెట్ లోకి తీసుకున్నారు జగన్. ఈ నిర్ణయం ధర్మానకు మనస్థాపానికి గురిచేసింది. ఏ మంత్రి పదవి కోసం ఎన్ని రోజులు జగన్ వెంట ఉన్నానో.. అదే పదవి దక్కకపోయేసరికి ధర్మానలో ఒక రకమైన అసంతృప్తి కనిపించింది. దీంతో పరిస్థితి చేయి దాటుతుందని భావించిన జగన్ విస్తరణలో ధర్మానకు ఛాన్స్ ఇచ్చారు. కానీ మునుపటిలా స్వేచ్ఛ లేదు. దీంతో అసంతృప్తితోనే మంత్రి పదవిని అనుభవించారు. ఈ ఎన్నికల్లో ఒక సాధారణ సర్పంచ్ చేతిలో ఓడిపోయారు. ఇష్టం లేని వైసీపీలో ఉండలేక.. ప్రత్యామ్నాయం లేక రాజకీయ సన్యాసం దిశగా అడుగులు వేస్తున్నారు. అయితే కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం టిడిపిలో చేరతారన్న ప్రచారం అయితే ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# దంతెవాడలో భారీ ఎన్‌కౌంటర్- 9మంది మావోయిస్టులు మృతి



హైదరాబాద్ : ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో మారోమారు కాల్పుల మోత మోగింది. జిల్లా రిజర్వ్ గార్డ్– సీఆర్‌పీఎఫ్ సంయుక్త బృందం– మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. దంతెవాడ ఎన్‌కౌంటర్‌లో 9మంది మావోయిస్టులు మరణించినట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన ఎన్?కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు వివరించారు. ఇప్పటి వరకు 9 మంది మావోయిస్టులను హతమార్చామని, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, 303 రైఫిల్, 315 బోర్ రైఫిల్ సహా పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని అధికారులు స్పష్టం చేశారు. “ఆపరేషన్?లో పాల్గొన్న జవాన్లంతా సురక్షితంగా ఉన్నారు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఆపరేషన్ పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడిస్తాము,” అని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

**8 నెలల్లో 145మంది మావోలు హతం..!**

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మావోయిస్టుల ఏరివేత గత కొంతకాలంగా సాగుతోంది. కొన్ని రోజుల క్రితం, ఆగస్ట్? 29న బస్తర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు అనుమానిత మావోయిస్టులు హతమయ్యారు. నారాయణపూర్ జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో మావోయిస్టు నేతలు ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ), స్పెషల్ టాస్క్?ఫోర్స్ (ఎస్టీఎఫ్), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) సంయుక్త బృందం గాలింపు చర్యలు చేపట్టగా కాల్పుల్లో ముగ్గురు మరణించారు. ఈ ఏడాది జూన్?లో జరిగిన ఎన్?కౌంటర్?లో ఏడుగురు నక్సలైట్లు మరణించారు. . నారాయణపూర్–దంతెవాడ సరిహద్దు ప్రాంతంలో భద్రతా సిబ్బంది చేపట్టిన ఆపరేషన్?లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇదే ఘటనలో ముగ్గురు భద్రతా సిబ్బంది సైతం గాయపడ్డారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం 2024 జనవరి– ఆగస్ట్?? మధ్యలో రాష్ట్రంలో భద్రతా దళాలతో జరిగిన వేర్వేరు ఎన్?కౌంటర్లలో 145 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఛత్తీస్?గఢ్?లో ఈ ఏడాది బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులు జరిపిన ఎదురుకాల్పుల్లో 34 మంది పౌరులు మరణించారు. 2026 మార్చి నాటికి దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తం చేస్తామని ఆగస్టు 24న కేంద్ర హోం మంత్రి అమిత్? షా హామీ ఇచ్చారు. ఛత్తీస్?గఢ్?లో వామపక్ష తీవ్రవాదంపై ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఛత్తీస్?గఢ్– పొరుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో పాల్గొన్న అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. నక్సల్స్ తిరుగుబాటుకు వ్యతిరేకంగా తీసుకున్న చర్యలు, వామపక్ష తీవ్రవాదం (ఎల్?డబ్ల్యూఈ) సమస్యాత్మక తొమ్మిది రాష్ట్రాల్లో రెడ్ కారిడార్లుగా పిలిచే ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతి రెండింటినీ కేంద్ర హోం మంత్రి నాటి సమావేశంలో పర్యవేక్షించారు.

# బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం.. 10 రోజుల్లోనే ఉరిశిక్ష!

న్యూఢిల్లీ : కోల్కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో ఇటీవల ట్రైనింగ్ వైద్యురాలు హత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన తర్వాత జరుగుతున్న పరిణామాలపై పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. అభయ ఘటనపై రాష్ట్రంలో అలజడులు సృష్టించే ప్రయత్నం జరుగుతుందంటూ సీఎం మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు బెంగాల్ అసెంబ్లీలో అపరాజిత స్త్రీ, శిశు సంరక్షణ ( అత్యాచార నిరోధక) యాంటీ రేప్ బిల్లును ప్రవేశపెట్టారు సీఎం మమతా బెనర్జీ. ఈ బిల్లుపై సుమారు రెండున్నర గంటల పాటు చర్చించారు. హత్యాచార నిందితులకు మరణ దండన విధించే రీతిలో బిల్లులో ప్రతిపాదనలు చేశారు. ఈ మేరకు బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అత్యాచారానికి పాల్పడితే వారికి పది రోజులలో ఉరిశిక్ష వేయడమే ఈ చట్టం లక్ష్యమని వివరించారు సీఎం మమతా బెనర్జీ. ఈ మేరకు సోమవారం నుంచి రెండు రోజులపాటు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేసి ఈ బిల్లుకు ఆమోదం తెలిపారు.

# తేలిపోయిన అమరావతిపై కుట్రలు !

అమరావతి :అమరావతిపై ఎన్నెన్ని కుట్రలు చేయాలో అన్నీ చేశారు. అన్నీ తేలిపోయాయి. అధికారంలో ఉండి ఏమీ చేయలేకపోయారు. అయినా అధికారంపోయిన తర్వాత బురదచల్లడం మాత్రం ఆపలేదు. అమరావతి మునిగిపోయిందని అదే పనిగా ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు సహాయ కార్యక్రమాలు ఎక్కడ జరుగుతున్నాయి?. విజయవాడలో బుడమేరు ముంపు ఉన్నప్రాంతాల్లో మాత్రమే జరుగుతున్నాయి. బెజవాడ మొత్తం కూడా ముంపులో లేదు. అమరావతిలో అయితే ఎక్కడా ముంపు అనే సమస్య లేదు. కొండవీటి వాగు నుంచి వచ్చిన నీళ్లను వచ్చినట్లుగా తోడేసే పంపింగ్ స్టేషన్ ను చంద్రబాబు ఎప్పుడో నిర్మించారు. దాంతో నీళ్లన్నింటినీ కృష్ణాలోకి ఎత్తిపోసేశారు. వర్షాలు ఆగిపోయిన మరుక్షణం అమరావతిలో చుక్క నీరు ఎక్కడా నిల్వ లేదు. పొలాల్లో కూడా ఇంకిపోయింది. సెక్రటేరియట్ దగ్గర లేదు.. హైకోర్టు దగ్గర లేదు.. ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ దగ్గర లేదు. అమరావతి ప్రాంత రైతులు, యువత ఎప్పటికప్పుడు వీడియోలు సోషల్ మీడియాలో పెట్టడంతో వైసీపీ నేతల కుట్ర తేలిపోయింది. తెలంగాణలో ఉన్న కొంత మంది కూడా అమరావతి పై అకారణ ద్వేషం పెంచుకుని అదే పనిగా తప్పుడు ప్రచారం చేశారు. అమరావతి వల్ల వారికి ఏమి నష్టం జరుగుతుందో అలాంటి వారు ప్రశ్నించుకుంటే మంచిది. ఏపీ రాజధాని లేని రాష్ట్రంగా ఉంది. ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఓ భయంకరమైన సునామీ నుంచి కోలుకునే ప్రయత్నంలో ఉంది. ప్రకృతి సిద్ధమైన సవాళ్లు వచ్చినప్పు డు ప్రజలకు ఓచేయి అందించాలి కానీ వారి నెత్తి మీద బండలు వేయకూడదు. కానీ అమరావతి విషయంలో కొంత మంది అదే పని చేసే ప్రయత్నం చేశారు.

# ఏపీలో వరద రాజకీయాలు.. జగన్‌పై సీఎం ఆగ్రహం.. విధి లేక బురదలోకి..



అమరావతి : వరదల్లోనూ ఏపీలో రాజకీయాలు హీటెక్కుతున్నాయి. చంద్రబాబు సర్కార్ చేస్తున్న ప్రతి విషయంపై బురద జల్లే ప్రయత్నం చేస్తోంది వైసీపీ. వరదలను తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేశారు పులివెందుల ఎమ్మెల్యే జగన్. గడిచిన ఐదేళ్లలో ఏనాడూ వరద ప్రాంతాలను సందర్శించని ఆయన.. నేరుగా బురద నీటిలోకి దిగి ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఎప్పటి మాదిరిగానే తన ప్రభుత్వం గురించి చెబుతూ, చంద్రబాబు సర్కార్‌పై నాలుగు రాళ్లు వేసే ప్రయత్నం చేశారు. వరదలతో బెజవాడ గజగజ వణికింది. పగలు.. రాత్రి తేడా లేకుండా బాధితులకు కలుస్తూ, వారిని నీటిలో నుంచి బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేశారు.. చేస్తున్నారు సీఎం చంద్రబాబు. కేంద్రం నుంచి ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. ఓ వైపు వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిస్తుండగా, మరోవైపు మాజీ సీఎం జగన్ ఎంట్రీ ఇచ్చేశారు. గడిచిన ఐదేళ్లలో ఏనాటి వరద ప్రాంతాలను పెద్దగా సందర్శించని జగన్, నేరుగా బురద నీటిలోకి దిగేశారు. పరదాల జగన్ నేరుగా నీటిలోకి దిగడం చూసి ఆశ్చర్యపోయారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై నాలుగు రాళ్లు వేశారు. వైసీపీ ప్రభుత్వం డబ్బా కొట్టే ప్రయత్నం చేశారు. ఇంకోవైపు వైసీపీ సోషల్‌మీడియాలో తన ప్రచారాన్ని కంటిన్యూ చేసింది. అమరావతి మునిగిపోయిందంటూ పెద్ద ఎత్తున ప్రచారం మొదలుపెట్టేసింది. సీఎం చంద్రబాబు ఇంటి కోసమే ఇదంతా చేస్తున్నారంటూ వండి వార్చింది. గతరాత్రి మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. వరదల గురించి చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో వైసీపీ చేస్తున్న ప్రచారంపై మండిపడ్డారాయన. క్రిమినల్స్ రాజకీయాల్లో ఉంటే పరిస్థితులు ఇలాగే ఉంటాయన్నారు సీఎం చంద్రబాబు. బ్యారేజ్ దగ్గరకు రెండు బోట్లు వచ్చాయని అవి ఎక్కడ నుంచి వచ్చాయో తెలీదన్నారు. గేటు డ్యామేజ్‌పై కొంత అనుమానం ఉందని వ్యక్తంచేశారు. అమరావతిపై పని గట్టుకుని ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. బ్లూ మీడియాలో ఇదంతా చేస్తోందని, ప్రతీ విషయంపై విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. కొన్ని విషయాల్లో డౌట్‌గా ఉందని, ఎవరినీ వదిలిపెట్టేదన్నారు. ఆ పార్టీలో జరుగుతున్న పరిస్థితులను చూశామని, ఎలాంటి చరిత్ర హీనులున్నారో తెలుస్తోందన్నారు. ఆ పార్టీని భూతంతో పోల్చారు సీఎం. గడిచిన ఐదేళ్లలో ఇలాంటి విపత్తులు వచ్చినప్పుడు సీఎం, మంత్రులు ఎవరైనా ఫీల్డ్ విజిట్‌కు వచ్చారా అంటూ వైసీపీపై బాణాలు సంధించారు సీఎం చంద్రబాబు. ఒకప్పుడు రెడ్ కార్పెట్ వేసుకుని ఫీల్డ్ విజిట్ చేసేవారని, విధి లేని పరిస్థితిలో బురదలోకి దిగారని తనదైన శైలిలో వ్యాఖ్యానించారు సీఎం. చెత్త రాజకీయాలు చేయడం, తుఫాను, డిజాస్టర్ గురించి మాట్లాడే నైతికత ఆ పార్టీకి లేదన్నారు. క్రిమినల్ నేచర్‌తో వాళ్లు ఏం చేస్తారో తెలీదన్నారు. వాళ్లే నేరాలు చేసి ఇతరులపై నెట్టేసి దాని ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. బుడమేరు అంటే ఏమిటో నేతలకు తెలీదని, దాని గేట్లు ఉన్నాయని మాట్లాడుతున్నారని, వాళ్లు ఏ విధంగా సీఎం అయ్యారో తెలీదన్నారు. వరద ప్రవాహం నేరుగా వస్తుందని విషయం తెలీదన్నారు. మా ఇంటిని కాపాడుకోవడానికి బుడమేరకు నీటిని పంపామని అంటున్నారని దుయ్యబట్టారు. అర్థ శతాబ్దంగా ఆ తరహా వరదలు బెజవాడను తాకలేదు. ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు అధికారులను అలర్ట్ చేస్తూనే ఉన్నారు. బాధితులకు సహాయక చర్యలు అందుతున్నాయో లేదో తెలుసుకునేందుకు ప్రతీ గంటకు ఒకసారి బోట్లతో ముఖ్యమంత్రి బాధితులను కలిసే ప్రయత్నం చేశారు. బాధితులను ధైర్యం చెప్పాల్సిన మాజీ సీఎం, అక్కడ కూడా రాజకీయం చేయడాన్ని ఆ పార్టీలో కొందరు నేతలు తప్పుబడుతున్నారు.

# రూ.2000 నోట్లపై ఆర్బీఐ కీలక నిర్ణయం..?




న్యూఢిల్లీ : గత ఏడాది 2000 రూపాయల బ్యాంకు నోట్లోను డిపాజిట్ చేయడం లేదా మార్చుకునే అవకాశం ఆర్బిఐ కల్పించిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. అయితే ఈ క్రమంలో తాజాగా 2000 రూపాయల నోట్ల విషయానికి సంబంధించి ఆర్బిఐ ఒక కీలక ప్రకటన చేసింది. అది ఏమిటి అంటే.. 2000 ఓట్లను మార్చుకునే సదుపాయం ఆర్బిఐ 19 కార్యాలయులలో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలియజేసింది. ఇప్పటికే ప్రజల వద్ద రూ.7261 కోట్ల విలువైన నోట్లు ఉన్నాయని ఆర్బిఐ తెలిపింది. అయితే., గత ఏడాది ఈ బ్యాంకు నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఆ సమయంలో చెలామణిలో ఉన్న రూ. 2000 బ్యాంకు నోట్ల మొత్తం విలువ రూ. 3.56 లక్షల కోట్లుగా సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. అయితే ఆగస్టు 30న బ్యాంకు సమయం ముగిసే సమయానికి రూ. 7261 కోట్లకు తగ్గినట్లు సమాచారాం. అయితే ప్రస్తుతం దేశంలోని ఏ పోస్టాఫీసు నుంచైనా రూ. 2000 నోట్లను తమ బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేసేందుకు ఆర్‌బీఐకి చెందిన ఏదైనా ఇష్యూ కార్యాలయానికి పంపవచ్చని ఆర్బిఐ తెలిపింది. అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలో రూ. 2000 నోట్లను డిపాజిట్ లేదా మార్పిడి చాల సులువుగా చేసుకోవచ్చు. 2016 నవంబర్ నెలలో అమలులో ఉన్న నోట్లోను రద్దుచేసి 2000 రూపాయల నోట్లోనూ చాలామందికి తీసుకొని వచ్చింది. అయితే మే 19, 2023 నుంచి నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపింది. అనంతరం 2023 అక్టోబర్ 9 నుంచి ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాల్లో వ్యక్తులు, సంస్థల నుండి రూ. 2000 బ్యాంక్ నోట్లను వారి బ్యాంక్ ఖాతాలలో డిపాజిట్ చేయడానికి అనుమతి ఇచ్చారు. ఇప్పటికైనా మనలో ఎవరి దగ్గరైనా రూ. 2,000 నోట్లు ఉంటే విషయం చేసుకోవడం ఉత్తమం.

# ఇలాగే దాడులు చేస్తే బందీలు “శవపేటికల్లో వస్తారు”.. ఇజ్రాయిల్‌కి హమాస్ వార్నింగ్..



న్యూఢిల్లీ : ఇజ్రాయిల్–హమాస్ యుద్ధంలో హమాస్ మిలిటెంట్లు బందీలను చంపడం మొదలుపెట్టారు. ఇటీవల గాజాలోని దక్షిణ ప్రాంతమై రఫాలోని భూగర్భ సొరంగాల్లో ఇజ్రాయిల్ సైన్యం ఆరుగురు బందీల మృతదేహాలను కనుగొంది. వీరిని అతి దగ్గర నుంచి తలలోకి కాల్చినట్లు తెలుస్తోంది. ఈ ఘటన ఇజ్రాయిల్ వ్యాప్తంగా నిరసనలకు కారణమైంది. బందీలను ప్రధాని బెంజమిన్ నెతన్యాహూని ప్రజలు నిందిస్తున్నారు. హమాస్‌తో బందీలను విడుదల చేసే ఒప్పందం చేసుకోవడంలో ఇజ్రాయిల్ ప్రధాని విఫలమయ్యారని ఆరోపించారు. ఇజ్రాయిల్ బలగాలు తమ స్థావరాలకు చేరుకుంటే, మేము మా కార్యకర్తలకు కొత్త ఆదేశాలు ఇచ్చామని, వారిని కాల్చి చంపుతామని హెచ్చరించాడు. బందీల మరణాలకు ఇజ్రాయిల్ బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. ఒప్పందం కుదుర్చుకోవడానికి బదులు సైనిక ఒత్తిడి ద్వారా బందీలను నెతన్యాహూ విడిపించాలని అనుకుంటున్నాడని, బందీలు శవపేటికల్లో తిరిగి వస్తారని, వారు సజీవంగా ఉండాలనుకుంటున్నారా లేదా అనేది వారి కుటుంబాలు ఎన్నుకోవాలి అని అతను చెప్పాడు. హమాస్ సీనియర్ లీడర్ సమీ అబు జుహ్రీ మాట్లాడుతూ.. నెతన్యాహూ ఆరుగురు బందీలను చంపాడు, అతను మిగిలిన వారిని చంపడానికి నిశ్చయించుకున్నాడు, ఇజ్రాయిల్ ఒప్పందాన్ని ఎంచుకోవాలని చెప్పాడు. ఇదిలా ఉంటే, ఇజ్రాయిల్‌ని ఉద్దేశిస్తూ హమాస్ హెచ్చరికలు జారీ చేసింది. ఇలాగే సైనిక ఒత్తిడి కొనసాగిస్తే బందీలను “శవపేటికల్లో పంపిస్తాము” అని చెప్పారు. హమాస్ సాయుధ విభాగం ఎజెడిన్ అల్–కస్సామ్ బ్రిగేడ్స్ ప్రతినిధి అబూ ఒబెయిడా ఒక ప్రకటనలో వార్నింగ్ ఇచ్చారు. ఇదిలా ఉంటే ఇజ్రాయిల్–హమాస్ మధ్య ఒప్పందం కోసం ఖతార్, అమెరికా, ఈజిప్ట్ ప్రయత్నిస్తున్నాయి. అయితే, ఈ చర్చల్లో కీలకమైన ఫిలడెల్ఫీ కారిడార్ ప్రతిబంధకంగా మారింది. ఈ ప్రాంతం నుంచి సైనికులను ఉపసంహరించుకోవాలని హమాస్ కోరుతుంటే, ఇజ్రాయిల్ మాత్రం అందుకు సిద్ధంగా లేదు. తాను లొంగిపోయేది లేదని ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మరోసారి ప్రకటించారు. అక్టోబర్ 07 దాడి తర్వాత గత ఏడాది కాలం హమాస్‌పై ఇజ్రాయిల్ యుద్ధం చేస్తోంది. ఈ దాడిలో హమాస్ మిలిటెంట్లు 1200 మంది ఇజ్రాయిలీలను ఊచకోత కోశారు. 240 మందిని బందీలుగా గాజాలోకి తీసుకెళ్లారు.

# Kolkata Police remove barricades, allow junior doctors to proceed to Bentinck street

Twenty-four hours after junior doctors started their march to Kolkata Police headquarters Lalbazar demanding police commissioner Vineet Goyal's resignation, the cops on Tuesday removed barricades and allowed the medics to march to Bentinck street from B B Ganguly street.From there a few representatives of junior doctors would be accompanied by senior officers of the Kolkata Police to Lalbazar where they were likely to meet Goyal. Police sources said that at the Bentinck Street crossing, a huge team of policemen would form a human chain."It will be a peaceful rally and we will march together till Bentinck Street. Our representatives will to Lalbazar to meet the CP," one of the agitating doctors told PTI.Junior doctors of different medical colleges who took out a rally to Kolkata Police headquarters Lalbazar demanding the resignation of police commissioner Vineet Goyal, stayed put at nearby B B Ganguly street even on Tuesday, more than 23 hours after they were stopped from marching further.The doctors, who were joined by several common people as well as students from other educational institutions, spent the entire Monday night on BB Ganguly street, around half a kilometre away from Lalbazar, to stop them from marching ahead.A huge contingent of Kolkata Police officers remained on guard on the other side of the barricade built with guardrails chained together and locked with padlocks.The junior doctors had placed the replica of a spine and red roses on the barricade. The replica is to emphasise the duty of the police force to protect citizens, they claimed."This was not in our plan. We did not know that Kolkata Police was so scared that they would put up 9-feet high barricade to stop us. Our agitation will continue till we are allowed to reach Lalbazar and meet the CP. We will continue sitting here till then," one of the agitating doctors told PTI.They continued shouting slogans seeking justice and protection for all, including doctors.Later, Additional Police Commissioner (III) of Kolkata Police Santosh Pandey along with other officers of the force reached the spot and held talks with the doctors to pacify them.The doctors started their march towards Lalbazar at around 2 pm on Monday holding placards which displayed illustrations of Goyal with texts calling for his resignation.They also burnt an effigy of the police commissioner after they were stopped on BB Ganguly street.They also raised slo-



gans, seeking exemplary punishment for the perpetrators of the alleged rape and murder of a trainee doctor at the RG Kar Medical College and Hospital.The medics have alleged inadequate steps by the police during its probe into the August 9 rape-murder of the young doctor, before the investigation was handed over to the CBI by the Calcutta High Court.Except for the headline, this story has not been edited by The Telegraph Online staff and has been published from a syndicated feed.

## "India's ties with Gulf nations deepen under PM Modi": EAM Jaishankar

Singapore, September 3 : Ahead of Prime Minister Narendra Modi's visit to Singapore, External Affairs Minister S Jaishankar highlighted the significant progress made in India's relationship with Gulf nations over the past decade.

Jaishankar also said that, unlike previous governments, the policies under PM Modi's administration have extended to include investments, technology, security and connectivity in Gulf countries.In an interview with Singapore-based 'The Strait Times,' Jaishankar on a question that there is a perception that India's principal focus in its extended neighbourhood is now the Gulf, not ASEAN, he said, "I would not take an either/or approach. Certainly, in the last decade, India's ties with Gulf nations have really taken off. Earlier governments used to view them more narrowly from the perspective of trade, energy and diaspora. In contrast, the Modi government's policies have extended to investments, technology, security and connectivity."Jaishankar also noted that India feels that the contributions of the Indian community are more acknowledged in the Gulf. "We definitely feel that the contributions of our community are more strongly recognised (in the Gulf ). Both the economic and demographic complementarities are today coming into much greater play. But because of this, I would not draw any conclusions in regard to ASEAN. Our ties have deepened as well in this very period."The External Affairs Minister further said that India being the fifth largest economy will necessarily have multi-directional engagements. He said, "The fact is that India - as the most populous country and currently the fifth-largest economy - will necessarily have multi-directional engagements. The world is not a zero-sum game for us."Jaishankar also expressed his views on the Act East policy and emphasised that Singapore has a central role to play. He said, "Singapore, which was at the core of our Look East policy, has an equally central role in the Act East policy as well. If you look at the new domains that reflect this evolution, Singapore's partnership in security, connectivity, technology and sustainability is evident.""The Act East policy is certainly very active for a variety of reasons. Southeast Asia itself has much untapped potential. Its demographics and growth prospects make it a long-term partner," Jaishankar said.Outlining an example, Jaishankar added, "Imagine, for example, what a change the Trilateral Highway (plan to connect India with Myanmar and Thailand) can make when completed. It is also a relationship that is indispensable for India's Indo-Pacific engagement. I would confidently predict a bright future."Notably, the Act East Policy focuses on the extended neighbourhood in the Indo-Pacific region, with ASEAN as its core. The objective of Act East Policy is to promote economic cooperation, cultural ties and develop strategic relationships with countries in the Indo-Pacific region through continuous engagement at bilateral, regional and multilateral levels, thereby providing enhanced connectivity in its broadest sense, including political, economic, cultural and people to people relations.

# Border Guard Bangladesh kills minor Hindu girl while she was trying to flee to India with her parents, BSF recovers dead body



On Monday (2nd September) morning, the Border Security Force (BSF) officials found the dead body of a minor Bangladeshi Hindu girl at the zero point of the India-Bangladesh international border near Kalerkhandi village in Kailashahar.She had a bullet injury on her body. The minor victim has been identified as Swarna Das, a Bangladeshi Hindu who is said to be in the age range of 14-16 years.As per reports, the minor girl was allegedly hit by a bullet fired by the Border Guard Bangladesh (BGB) on Sunday night. The incident took place when she was attempting to flee Bangladesh along with her parents.They were trying to illegally cross the India-Bangladesh border to escape the ongoing religious persecution of Hindus in the Islamic nation.The incident came to light on Monday morning when the BSF personnel spotted a body at the zero point. As per reports, the Bangladeshi authorities were unable to retrieve her body as the girl died within Indian territory.Afterwards, BSF and Bangladeshi officials reached the spot and retrieved the body. Her body was then sent for post-mortem to Unakoti District Hospital in Kailashahar.

Body of Swarna Das found at zero point

According to sources, Swarna and her parents - Rebati Das (Parendra Das as per Bangladeshi media reports) and Rani Das had hired an agent to cross the border and enter Indian territory.However, on Sunday night, when they were attempting to cross the border near pillar no-57, the BGB opened fire in which the minor was hit by a bullet.Despite the bullet injury, Swarna ran a short distance before she died at the zero point. Her parents and others took shelter in a house in Lalarchak village to avoid getting hurt in the indiscriminate firing. They were later apprehended by the BGB.In the pandemonium, they fell ill and are currently undergoing treatment at Moulvibazar District Hospital.

Bangladeshi media blames BSF

However, the Bangladeshi side has blamed BSF for her death alleging that the girl was killed by gunfire from the Indian Border Security Force (BSF) at the Kulaura border in Moulvibazar.The victim was the daughter of Parendra Das, a resident of Kalnigiri village in the West Juri Union of Juri Upazila. The minor was studying in the eighth grade at the local Nirod Bihar High School.Her parents stated that they have four children and one of their sons has been living in Tripura, India, for a long time.Religious persecution of Hindus in BangladeshIt is pertinent to note that the cases of Bangladeshis illegally crossing Indian territory have surged after the violent protesters ousted the country's elected Prime Minister Sheikh Hasina.It is said that they are predominantly Hindus who are trying to flee Bangladesh to escape ongoingreligious persecutionof Hindus by mobs of BNP-Jamaat supporters.Ground reportsfrom Bangladesh have revealed the extent of atrocities being committed against the Hindus in the Islamic nation and how the persecuted Bangladeshi Hindus have been pleading with India to grant them visas.They have lamented that they don't want to live in fear, and if India doesn't heed their request, they will cross the country's border without visas.

# SC Praises Yogi Govt's Reply On 'Bulldozer Action'; What Uttar Pradesh Submitted In Its Affidavit

SC On Bulldozer Action: After its sharp criticism of the 'bulldozer action' against accused in criminal cases by the state governments, the Supreme Court praised the submissions made by the Uttar Pradesh government on the issue, a Dainik Jagran report stated on Tuesday.Yogi Adityanath-led government has submitted an affidavit in the apex court, stating that no property belonging to a person was bulldozed without following the legal process therein.The Special Secretary of the Home Department stated in the affidavit that any immovable property can be demolished under legal procedures, and we are adhering to that process. This comes as several petitioners moved the Supreme Court against the increasing trend of bulldozing the houses, shops and commercial prop-



erties of the accused by the state government.

SC's Sharp Criticism Of Bulldozer Action

In a sharp reaction against the practice of 'bulldozer action', the Supreme Court has launched a strong criticism of state governments for demolishing the homes of accused individuals, raising several questions on the practice. The Court stated that even if an accused person is proven guilty, it is not justified in any way to demolish their home.

'Will Lay Pan-India Guidelines'

A Supreme Court bench, comprising of justices BR Gavai and KV Viswanathan, on Monday, indicated that it will lay down guidelines on the recent bulldozer practices opted by governments on immovable properties. The bench had also sought suggestions from the concerned parties over the issue.

'Won't Protect Illegal Encroachment'

However, the top court made it clear that it would not protect any illegal structure obstructing public roads. The top court said that the demolition of properties should be done as per law. The top court assured that it would resolve the issue and listed the matter for September 17.





రాయల్ సినిమా

# మూడో ఎన్టీఆర్ కనిపించేది అప్పుడే..!



నందమూరి ఫ్యామిలీ నుంచి నాలుగో తరం హీరో ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. నందమూరి తారక రామారావు తనయుడు హరికృష్ణ మనవడు(జానకీరామ్ తనయుడు) ఎన్టీఆర్ హీరోగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవ్వబోతున్నాడు. నందమూరి ఫ్యామిలీ తో సన్నిహిత సంబంధాలు ఉన్న వైవిఎస్ చౌదరి దర్శకత్వంలో కొత్త ఎన్టీఆర్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. సీనియర్ ఎన్టీఆర్, జూనియర్ ఎన్టీఆర్ తర్వాత ఇప్పుడు మూడో ఎన్టీఆర్ టాలీవుడ్ లో అడుగు పెట్టబోతున్నాడు. వరుసగా ప్రెస్ మీట్ లు ఏర్పాటు చేసి వైవిఎస్ చౌదరి సినిమాకు సంబంధించిన విషయాలను వెల్లడిస్తూ ఆసక్తి పెంచుతున్నాడు.ఒకప్పుడు పలు సూపర్ హిట్ సినిమాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన దర్శకుడు వైవిఎస్ చౌదరి గత కొంత కాలంగా సక్సెస్ లు దక్కించుకోలేక పోయాడు. అయినా కూడా ఆయన నుంచి సినిమా వస్తుందంటే ఒక వర్గం ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంటుంది. మంచి ఫ్యామిలీ, కమర్షియల్ సినిమాలు తీయగల సత్తా ఉన్న దర్శకుడు చౌదరి అంటారు. అందుకే ఆయన నుంచి నందమూరి ఫ్యామిలీ నాలుగో తరం హీరో సినిమా అనగానే అందరి దృష్టి అటు వైపుకు మళ్లింది. కచ్చితంగా ఆకట్టుకునే విధంగా ఉంటుందనే నమ్మకంను ప్రతి ఒక్కరు వ్యక్తం చేస్తూ సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నామని అంటున్నారు.ఇప్పటి వరకు సినిమాకు సంబంధించిన పలు విషయాలను చౌదరి వెల్లడించారు. హీరో ఎన్టీఆర్, హీరోయిన్ తెలుగు అమ్మాయి వీణా రావు అని, ఈ సినిమా పీరియాడిక్ డ్రామాగా 1980 కథతో రూపొందబోతున్నట్టు ప్రకటించాడు. తెలుగు తనం ఉట్టి పడటంతో పాటు, తెలుగు సంప్రదాయాలకు పెద్ద పీట వేసే విధంగా ఈ సినిమా ఉంటుందని చెప్పిన చౌదరి ఒక మంచి రోజు చూసి హీరో, హీరోయిన్ లను పరిచయం చేస్తానంటూ ప్రకటించాడు. మొదట హరికృష్ణ పుట్టిన రోజున హీరో ఎన్టీఆర్ లుక్ రివీల్ చేయాలని భావించినప్పటికీ ఆ రోజు బాగా లేదనే ఉద్దేశ్యంతో వాయిదా వేయడం జరిగింది.ఇటీవల జరిగిన ప్రెస్ మీట్ లో తమ హీరో ఎన్టీఆర్ ను ఇంకా హీరోయిన్ వీణా రావును దసరా సందర్భంగా రివీల్ చేస్తామంటూ ప్రకటించాడు. టైటిల్ ను కూడా అదే సమయంలో ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. అచ్చ తెలుగు టైటిల్ ను ఇప్పటికే ఖరారు చేయడం జరిగిందని, త్వరలోనే ఆ టైటిల్ ను ప్రకటిస్తామని పేర్కొన్నాడు. ఈ సినిమాను గతంలో మాదిరిగా తన బ్యానర్ బొమ్మరిల్లు బ్యానర్ లో కాకుండా భార్య గీత నిర్మాణంలో న్యూ టాలెంట్ రోర్స్ బ్యానర్ లో సినిమాను చేయబోతున్నాడు. విభిన్నమైన కథాంశంతో మూడో ఎన్టీఆర్ ను పరిచయం చేయబోతున్న చౌదరికి పూర్వ వైభవం ఈ సినిమాతో దక్కేనా చూడాలి.

# అక్కడ ముగింపు...ఇక్కడ ఆరంభం!



విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. చాలా కాలం తర్వాత అనీల్ మళ్లీ వెంకీలో రొమాంటిక్ హీరోని తట్టి లేపుతుప్పాడు. ఇద్దరు భామల ముద్దుల ప్రియుడిగా హైలైట్ చేస్తున్నారు. ఇంట్లో ఇల్లాలు వంటిట్లో ప్రియురాలు అన్న తరహా లోనే సినిమా ఉంటుందని ప్రచారంలో ఉంది. మాజీ ప్రేయసి, అందమైన భార్య మధ్య నలిగిపోయే హీరోగా వెంకటేష్ కనిపిస్తారని సమాచారం.ఇదొక ట్రయాంగిల్ లవ్ కమ్ క్రైమ్ స్టోరీగా మలుస్తున్నాడు. నెల రోజులుగా రెండవ షెడ్యూల్ పొల్లాచ్చిలో జరుగుతోంది. తాజాగా ఆ షెడ్యూల్ పూర్తయింది. ఇందులో రెండు పాటల చిత్రీకరణ సహా కొన్ని కీలక సన్నివేశాలు పూర్తి చేసారు.

ఇందులో వెంకటేష్, ఐశ్వర్యా రాజేష్, మీనాక్షి చౌదరి సహా ప్రధాన తారగణ మంతా పొల్గొంది. పొల్లాచ్చిలో ముగ్గురి మధ్య కొన్ని రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమచారం.సినిమాలో ఈ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అలాగే కొత్త షెడ్యూల్ ఇదే నెలలో హైదరాబాద్ లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. దానికి సంబంధించి పనుల్లో టీమ్ బిజీ అవుతుంది. ఇక రిలీజ్ ఇప్పటికే ఫిక్స్ అయిన సంగతి తెలిసిందే. సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తున్నట్లు ప్రాజెక్ట్ ప్రకటించిన సమయంలోనే రివీల్ చేసారు.టైటిల్ గా కూడా రిలీజ్ కి సింక్ అయ్యేలా సంక్రాంతికి వస్తున్నాం అనే టైటిల్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. వర్కింగ్ టైటిల్ గా అదే తెరపైకి వచ్చింది. ఇద్దరు హీరోయిన్లతో వెంకటేష్ చాలా కాలం తర్వాత నటిస్తోన్న సినిమా ఇదే కావడం విశేషం. ఇంతవరకూ అనీల్ తో వైఫల్యం కూడా ఎదురవ్వలేదు. చేసిన రెండు సినిమాలు ఎఫ్ -2, ఎఫ్ -3 మంచి విజయాలు సాధించిన సంగతి తెలిసిందే.

# హిట్-3 మిడ్ నుంచే మొదలవుతుందా?



ఇటీవలే నేచురల్ స్టార్ నాని సరిపోదా శనివారంతో మరో హిట్ ని ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే. అంతకు ముందు అదే దర్శకుడు వివేక్ ఆత్రేయ అంటే సుందరానికీ అనే సినిమాతో ప్లాప్ ఇచ్చినా? తాజా విజయంతో దాన్ని బ్యాలెన్స్ చేసాడు. ఇక్కడ ప్లాప్ డైరెక్టర్ కి నాని ఛాన్స్ ఇచ్చి సక్సెస్ కొట్టడం అన్నది హైలైట్ అయిన అంశం. ఇది కేవలం నాని మాత్రమే సాధ్యమని ప్రూవ్ చేసాడు.ఇదే ఉత్సాహంలో హిట్-3ని పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్నారు. చాలా కాలంగా పెండింగ్ పడి పోతున్న చిత్రాన్ని ఎట్టకేలకు ఈనెల మిడ్ నుంచే మొదలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారుట. మొదటి షెడ్యూల్ హైదరాబాద్ లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రీ ప్రొడక్షన్ పనుల కూడా ముగింపు కు రావడంతో ఆలస్యం చేయకుండా పట్టాలెక్కించాలని దర్శకుడు శైలేష్ కొలను కూడా రెడీ గా ఉన్నారుట.శైలేష్ కొలను గత సినిమా సైంధవ్ ప్లాప్ అయిన సంగతి తెలిసిందే. దీంతో మరో ఆలోచన లేకుండా హిట్-3పైనే దృష్టి పెట్టి పనిచేస్తున్నాడు. క్రైమ్ థ్రిల్లర్ చిత్రాల దర్శకుడిగా శైలేష్ కి మంచి పేరున్న సంగతి తెలిసిందే. హిట్ ఫ్రాంచైజీ అతడితోనే వెలుగులోకి వచ్చింది. రెండు భాగాలు మంచి విజయం సాధించడం..వాటిని నాని నిర్మించడంతో? మూడవ భాగంలో తానే హీరో అయిపోయాడు.హిట్ -3తో పాటే నాని, శ్రీకాంత్ ఓదేల చిత్రాన్ని కూడా సమాంతరంగా ప్రారంభించాలనుకుంటున్నారుట. దసరా తర్వాత శ్రీకాంత్ మళ్లీ నానితోనే రెండవ సినిమా చేస్తున్నాడు. హీరోలంతా బిజీగా ఉండటంతో శ్రీకాంత్ కి మరోసారి నానినే ఛాన్స్ ఇచ్చాడు.

# ప్రభాస్ 'స్పిరిట్' రెండు కొత్త అప్‌డేట్స్!



ప్రభాస్ సలార్, కల్కి 2898 ఏడి సినిమాలతో బ్లాక్ బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాడు. వరుసగా రికార్డ్ స్థాయి వసూళ్లు సాధించిన ప్రభాస్ తదుపరి సినిమాలపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. రాజాసాబ్, ఫౌజీ, కల్కి 2, సలార్ 2 సినిమాలు ఇప్పటికే లైన్ లో ఉన్నాయి. అవే కాకుండా అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాల దర్శకుడు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ చేసేందుకు ప్రభాస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ ప్రారంభం అయ్యింది. ఈ ఏడాది చివరి వరకు స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేస్తానంటూ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ గతంలో ప్రకటించాడు.స్పిరిట్ లో ప్రభాస్ ఎలా ఉంటాడు, ఎలాంటి నేపథ్యంలో సినిమా ఉంటుంది అనే ఆసక్తి అందరిలోనూ ఉంది. ఇప్పటికే సినిమా గురించి పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. తాజాగా మరో రెండు ఆసక్తికర అప్డేట్స్ ప్రచారం జరుగుతున్నాయి. సినిమాలో ప్రభాస్ ను రెండు విభిన్నమైన పాత్రల్లో చూడబోతున్నామట. ఒక పాత్ర మరీ వైల్డ్ ఎలిమెంట్స్ తో కూడి ఉంటుందని, ఒక పాత్ర సాఫ్ట్ గా ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ఇక మరో ఆసక్తికర విషయం ఏంటంటే ఈ సినిమా మాఫియా నేపథ్యంలో సాగబోతుందట. కథ లో ప్రభాస్ పాత్ర గతంలో ఎప్పుడూ చూడనటువంటి మాఫియా డాన్ గా కనిపించబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.సందీప్ రెడ్డి వంగ సినిమా అనగానే వైల్డ్ ఎలిమెంట్స్ ఇంకా రొమాన్స్ ఎక్కువ అనే విషయాలు గుర్తుకు వస్తాయి. స్పిరిట్ సినిమాలోనూ ప్రభాస్ ఫ్యాన్స్ ని సర్‌ప్రైజ్ చేసే విధంగా వైల్డ్ యాక్షన్ సన్నివేశాలు ఇంకా రొమాంటిక్ సన్నివేశాలు ఉండబోతున్నాయి అంటూ ఇప్పటికే ప్రభాస్ సన్నిహితులు చెబుతున్నారు. సందీప్ రెడ్డి వంగ గతంలో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ స్పిరిట్ సినిమా తనకు చాలా స్పెషల్, తప్పకుండా ప్రభాస్ ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరు కూడా మెచ్చే విధంగా తీయాలని భావిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు.అన్ని అనుకున్నట్లు జరిగితే స్పిరిట్ సినిమా షూటింగ్ 2025 లో ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. సినిమా ను ఏడాదిలో పూర్తి చేసి 2026 లోనే సినిమాను విడుదల చేయాలని దర్శకుడు సందీప్ వంగ భావిస్తున్నాడు. ప్రస్తుతం ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ నేపథ్యంలో స్పిరిట్ కు ఎప్పటికి డేట్లు ఇస్తాడు అనేది తెలియాల్సి ఉంది. త్వరలోనే ప్రభాస్ రాసా సాబ్ విడుదలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అంతే కాకుండా సలార్ 2 ఇంకా కల్కి 2 సినిమాల షూటింగ్స్ విషయంలోనూ స్పష్టత రానుంది. ఇక హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న ఫౌజీ సినిమా విడుదల కూడా 2025 లో ఉండే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.

రాయల్ స్పోర్ట్స్

# మళ్లీ తుది జట్టు నుంచి తప్పించాలనే ఆలోచన రాకుండా చేశా: షమి ఆసక్తికర వ్యాఖ్యలు



ఈ తరం అత్యుత్తమ బౌలర్లలో ఒకడైన మహ్మద్ షమి కొన్నాళ్లుగా భారత పేస్ బౌలింగ్ విభాగానికి కీలకంగా ఉన్నాడు. ముఖ్యంగా టెస్టులు, వన్డేల్లో అతడు గణనీయమైన ప్రభావం చూపుతున్నాడు.2023 వన్డే ప్రపంచకప్‌లో భారత్ ఫైనల్‌కు చేరడంలో షమి ప్రధాన పాత్ర పోషించాడు. 7 మ్యాచ్‌ల్లోనే 24 వికెట్లు పడగొట్టి టోర్నీలో అత్యధిక వికెట్లు సాధించిన వీరుడిగా నిలిచాడు. ఈ టోర్నమెంట్ ఆరంభ మ్యాచ్‌ల్లో షమికి తుది జట్టులో అవకాశం దక్కలేదు. దీంతో టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌పై విమర్శలు వచ్చాయి. హార్దిక్ పాండ్య గాయపడిన తర్వాత షమికి ఛాన్స్ ఇచ్చారు. ఈ అవకాశాన్ని అతడు సద్వినియోగం చేసుకున్నాడు. ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన క్రికెట్ అవార్డుల కార్యక్రమంలో షమితోపాటు రోహిత్ శర్మ , మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తోపాటు మరికొంతమంది ఆటగాళ్లు పాల్గొన్నారు. ఈ క్రమంలోనే వరల్డ్ కప్‌లో తుది జట్టు నుంచి తప్పించినప్పుడు ఎలా ఫీలయ్యావనే ప్రశ్న షమికి ఎదురవగా.. తనకిది అలవాటైపోయిందని షమి ఆసక్తికరంగా సమాధానమిచ్చాడు.''2015, 2019 ప్రపంచకప్‌తోపాటు 2023 వరల్డ్ కప్‌లోనూ ఇలానే జరిగింది. నాకు అవకాశం దక్కగానే మంచి ప్రదర్శనలు ఇచ్చి నన్ను మళ్లీ డ్రాప్ చేయాలనే ఆలోచన టీమ్‌మేనేజ్‌మెంట్‌కు రాకుండా చేశా. కష్టపడి పనిచేస్తూ నిరూపించుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటా. తుది జట్టులో ఛాన్స్ దక్కకపోతే బెంచ్‌కు పరిమితమై మైదానంలోని ఆటగాళ్లకు నీళ్లు మాత్రమే ఇవ్వగలను. అందుకే అవకాశం వచ్చినప్పుడు దాన్ని సద్వినియోగం చేసుకోవడం మంచిది" అని షమి అన్నాడు. షమి సరదాగా సమాధానమివ్వడంతో అక్కడున్న రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, శ్రేయస్ అయ్యర్, సునీల్ గావస్కర్, హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ ముఖాల్లో నవ్వులు పూశాయి.గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్న షమి కొన్ని నెలలుగా భారత జట్టుకు దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం కోలుకున్న అతడు సెప్టెంబరు 19 నుంచి బంగ్లాదేశ్‌తో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌తో పునరాగమనం చేయాలని చూస్తున్నాడు.

# 10 వేల పరుగులు చేయకపోతే సిగ్గుపడాలి.. కోహ్లీ-హర్భజన్ సంభాషణ



ప్రస్తుతం ప్రపంచంలో మేటి బ్యాటర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్న విరాట్ కోహ్లీ కెరీర్ ఆరంభంలో కాస్త ఇబ్బందిపడ్డాడు. క్రమక్రమంగా తన నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటూ, సీనియర్లు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తూ స్టార్ బ్యాటర్‌గా ఎదిగాడు. కెరీర్ మొదట్లో కోహ్లీతో జరిపిన సంభాషణను టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ తాజాగా పంచుకున్నాడు.''నాకు ఒక సంఘటన గుర్తుంది. అది శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్. అజంతా మెండిస్ వరుసగా వికెట్లు తీస్తున్నాడు. అప్పుడు క్రీజులోకి వచ్చిన కోహ్లీ స్వేచ్ఛగా ఆడి అర్ధశతకం చేశాడు. అతను నన్ను 'పాజీ (అన్న) నేను ఎలా ఆడాను?' అని అడగ్గా 'బాగా ఆడావు' అని చెప్పా. పాజీ నేను ఔట్ కాకుండా మరిన్ని పరుగులు చేయాల్సింది అన్నాడు. అతడి యాటిట్యూడ్ నాకు నచ్చింది. కోహ్లీ టెస్ట్ క్రికెట్ విషయానికొస్తే.. ఈ ఫార్మాట్‌లో అతని అరంగేట్రం వెస్టిండీస్‌పై జరిగింది. విండీస్ పేసర్ ఫిడెల్ ఎడ్వర్డ్స్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ షార్ట్ బాల్‌తో కోహ్లీని బోల్తా కొట్టించాడు. దీంతో అతడు తీవ్ర నిరాశకు గురయ్యాడు. సరిగ్గా బ్యాటింగ్ చేయలేనా?అనే అనుమానాలు పెంచుకున్నాడు. అప్పుడు నేను కోహ్లీతో "టెస్ట్ క్రికెట్‌లో 10,000 పరుగులు చేయకపోతే నువ్వు సిగ్గుపడాలి. నీకు టెస్టుల్లో 10 వేల రన్స్ చేయగలిగే సత్తా ఉంది. నువ్వు దీన్ని పూర్తి చేయకపోతే అది తప్పే అవుతుంది" అని కోహ్లీతో చెప్పానని హర్భజన్ సింగ్ గుర్తు చేసుకున్నాడు.ధోనీ, రోహిత్‌శర్మ కెప్టెన్సీ మధ్య తేడాలను కూడా భజ్జీ వివరించాడు. హర్భజన్ వీరిద్దరి నాయకత్వంలో ఆడిన సంగతి తెలిసిందే. "ధోనీ ఎప్పుడూ ఆటగాళ్ల దగ్గరకు వెళ్లి ఇలా ఆడు, అలా బౌలింగ్ చేయ్ అని చెప్పడు. తప్పుల నుంచి వారే స్వయంగా నేర్చుకునేలా చూస్తాడు. ఈ విషయంలో రోహిత్ శైలి భిన్నంగా ఉంటుంది. రోహిత్ ప్రతీ ఆటగాడి భుజంపై చేయి వేసి మాట్లాడతాడు. నువ్వు ఇది చేయగలవ్ అనే నమ్మకాన్ని ఇచ్చి ప్రోత్సహిస్తాడు' అని హర్భజన్ వివరించాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com